TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 94906 17666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 159 గురువారం, మే 14, 2026, పేజీలు - 08 వెల : 4/-

## సీఎం రేవంత్‌రెడ్డితో ఉబర్ సీఈవో భేటీ..

# హైదరాబాద్‌లో విస్తరణపై చర్చ

హైదరాబాద్, మే 13 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్) మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర సీఎం



సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## బండి భగీరథ్‌ను

# తప్పించే అవసరం మాకు లేదు

హైదరాబాద్, మే 13: పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు. మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా



కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ ా×=తో అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## పోలీసులకు బండి సంజయ్ కుమారుడు

# భగీరథ్ మెయిల్

- శుక్రవారం విచారణకు హాజరవుతానని వెల్లడి
- పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్
- పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో 2 గంటలకు విచారణకు రావాలని మంగళవారం నోటీసులిచ్చిన పోలీసులు
- ఎల్లుండి విచారణకు హాజరవుతానని మెయిల్ పంపిన బండి భగీరథ్

హైదరాబాద్ : పోక్సో కేసులో పోలీసుల విచారణకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ గైర్హాజరయ్యారు. పోక్సో కేసు విచారణ కోసం (బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని ఆయనకు పోలీసులు మంగళవారం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. బండి భగీరథ్ హాజరు కాకుండా ఎల్లుండి విచారణకు హాజరవుతానని పేట్‌బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపారు. పోలీసుల విచారణకు సహకరిస్తా : ఎల్లుండి పోలీసుల ఎదుట విచారణకు హారవుతానని పేర్కొన్నారు. పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తామని మెయిల్?లో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న అన్ని ఆధారాలను పోలీసులకు ఇస్తామని భగీరథ్ తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం తర్వాత సెక్షన్‌లు మార్పు : బాధితురాలి తల్లి ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా బీఎన్ఎస్‌లోని సెక్షన్ 74,





75, పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12 కింద గత శుక్రవారం కేసు నమోదు చేశారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోక్సో చట్టంలోని కఠినమైన 5(1) రెడ్ విత్ 6 సెక్షన్‌ను కూడా చేర్చారు.

## రైతులకు గుడ్ న్యూస్ వరి కనీస మద్దతు ధర పెంపు

న్యూ ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంపునకు ఆమోదం తెలిపింది. ఖరీఫ్ పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు రూ.2.6 లక్షల కోట్లు వెచ్చించాలని నిర్ణయించింది. అగ్రికల్చర్ కాస్ట్ ప్రైసెస్ కమిషన్ సిఫార్సుల మేరకు వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. క్వింటా వరికి కనీస మద్దతు ధరను రూ.72 పెంచి రూ.2,441 చెల్లించాలని నిశ్చయించింది. క్వింటా జొన్న కనీస మద్దతు ధరను రూ.4,023కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది."ఏడాదికి 824.41 లక్షల మిలిటన్ టన్నుల పంట సేకరణ చేస్తున్నాం. పంట ఖర్చుకు అదనంగా 50 శాతం కనీస మద్దతు ధరగా నిర్ణయం చేశాం. 2014-26 మధ్య ఖరీఫ్ పంటలకు రూ.19 లక్షల కోట్ల కనీస మద్దతు ధర చెల్లించాం. 2014-26 మధ్య 8,746 లక్షల మిలిటన్ టన్నుల ఖరీఫ్ పంట సేకరించాం. యూపీఏ హయాం కంటే నాలుగు రెట్లు అధికంగా రైతులకు ఖరీఫ్ చెల్లింపులు చేస్తున్నాం" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# దుబారా ఖర్చులను తగ్గిద్దాం



అమరావతి, మే 13 : పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన పొదుపు సూచనలపై సీఎం స్పందించారు. నిడమర్రులో సీఎం చంద్రబాబు (బుధవారం) పర్యటించారు. కిమ్స్ ఆస్పత్రికి భూమి పూజ చేశారు. బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్, అమలాపురం ఎంపీ హరీశ్ బాలయోగి, మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కార్యాచరణ ప్రకటిస్తాం. ప్రధాని ప్రకటించిన 8 పొదుపు సూచనలు పాటించాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. మరో రెండు రోజుల్లో ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు... ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు 8 సూచనలను మనం పాటించాలని.. తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని దిశానిర్దేశం చేశారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని.. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటీ అని.. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుందని.. దీనిని ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయని.. దేశం మొత్తం దుబారాను తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించాలి.. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజాప్రతినిధులు ఆదర్శంగా నిలవాలని.. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలని సూచించారు. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ సూచించారని.. దీనిని కూడా మనం పాటిద్దామని పిలుపునిచ్చారు. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయని వివరించారు. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే మన పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. 'నాదేశం-నా బాధ్యత' అనే ఆలోచనను ప్రజలంతా ఆచరించాలని అన్నారు. రెండు రోజుల్లో ఈ విషయంపై చర్చించి ప్రకటన చేస్తామని తెలిపారు.

## ప్రధాని అయినా, కేంద్ర మంత్రి అయినా తప్పు చేస్తే

# శిక్ష పడాల్సిందే



మహబూబాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన కేసు వివాదంపై మంత్రి సీతక్క స్పందించారు. కేంద్ర మంత్రి అయినా, ప్రధానమంత్రి అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందేనని అన్నారు. భగీరథ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా తాత్సారం చేయలేదని సీతక్క స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోక్సో కేసు నమోదు చేశామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కారణంగా కేసు నమోదు చేయడంలో ఒక్క రోజు ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని మంత్రి సీతక్క ఒప్పుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయడం కాలయాపన కోసం కాదని, నిజానిజాలు వెలికితీయడానికేనని పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు ఎంతటి వారైనా పోలీసుల విచారణకు హాజరు కావాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబాలు మహిళలను గౌరవించాలని, ప్రజలను ప్రేమించాలని ఈ సందర్భంగా సీతక్క విజ్ఞప్తి చేశారు. బాలికపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు అయ్యింది. అప్పటి నుంచి భగీరథ్ పరారీలో ఉన్నట్లు సమాచారం. బుధవారం పోలీసుల ఎదుట హాజరుకావాల్సి ఉంది. అయితే, వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నెల 15వ తేదీన విచారణకు హాజరవుతానని పేర్కొంటూ పేట్ బషీరాబాద్ పోలీసులకు, సిట్ అధికారులకు ఈ-మెయిల్‌తోపాటుభగీరథ్ లేఖ పంపించారు.

## సోషల్ మీడియాలో నిబంధనలు మీరితే

# కఠిన చర్యలు




హైదరాబాద్: మే 13, : తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. (బుధవారం) ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఘర్షణలు తలెత్తకుండా వ్యవహరించాలి.. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండువర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు.

## మహిళల పట్ల నేరాల పెరుగుదలపై

# కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: మే 13, :తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలో నే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోంమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన



నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉంది.' అని ట్విట్టర్ (ఎక్స్)లో కేటీఆర్ పేర్కొన్నారు. వెల్‌డన్ రాహుల్ గాంధీ.. నిజంగానే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యంగ్యంగా అభినందించారు.

గురువారం,
మే 14, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ములుగు జిల్లాకి నూతనంగా బదిలీ అయిన కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

**- ములుగు కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
ఈ కార్యక్రమంలో ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, డీసీసీ మాజీ అధ్యక్షుడు కునురు అశోక్ గౌడ్,జిల్లా నాయకులు లక్కీ,సర్పంచ్ శ్రీను, మజామిల్,విజయ్ యాదవ్,యూత్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు నాంపల్లి సుమన్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానం.

**- సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం**

**- (మేడారం )నార్లపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై అచ్చ కమలాకర్**



**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే** భారత్ ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు ఎక్కడ ఏమి జరిగిన సమాచారాన్ని తొందరగా పసిగట్టవచ్చని ఎస్సై కమలాకర్ అన్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యము లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేర చరిత్రను అరికట్టడానికి ఉపయోగపడతాయని, ఈరోజులలో ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఏక్షణములో ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని విషయం గ్రామములో సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందని, గ్రామంలో ఎలాంటి క్రైమ్ జరిగిన పోలీసులకుఉపయోగపడుతుందన్నారు. ఈ సీసీ కెమెరాలో గ్రామంలో జరుగుతున్న మంచి చెడు విషయాలనుగుర్తించడానికి ఉపయోగపడతాయన్నారు. సైబర్ నేరగండ్లు ఎక్కువైపొయ్యారు గ్రామాలలో గాని మండలంలో గాని జిల్లాలలోగాని పట్టణాలలో గాని అక్కడ అక్కడ ఎక్కడో ఒక్క చోట రోజు రోజుకు బాగదొంగతనాలు జరుగుతున్నాయి పసిగట్టే గుణం ఉండాలి ప్రతి ఒక్కరికీ అని అన్నారు సెల్ ఫోన్లు కొత్త వాళ్ళకు ఇవ్వకండి ఫోన్ సమాచారంతో జరుగుతున్నాయి దుకాణం యజమానులు అందరూ జాగ్రత్తగా వహించాలి అని అన్నారు అవసరం ఉన్న వాళ్ళు సీ సీ కెమెరాలు ఉపయోగించుకొండి

# పశువుల అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు:ఎస్సై ఆలకుంట రాజేందర్



**నమస్తేభారత్:టేకులపల్లి,మే 13** పశువుల అక్రమ రవాణా మరియు అక్రమ వధకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ హెచ్చరించారు.బుధవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా పశువుల రవాణాకు ప్రయత్నించిన ఐదుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ,పశువుల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలను గుర్తు చేశారు.పశువుల అక్రమ రవాణా చేయడం'జంతు హింస నిరోధక చట్టం-1960 మరియు'తెలంగాణ పశువుల వధ నిరోధక చట్టం'ప్రకారం శిక్షార్హమైన నేరమని పేర్కొన్నారు.రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని,ఎటువంటి అనుమతులు లేకుండా పశువుల అక్రమ రవాణా చేయడాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని తెలిపారు.పశువుల అక్రమ వధకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.గ్రామాల్లో ఎక్కడైనా పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు అనుమానం వస్తే,ప్రజలు వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.చట్టాన్ని అతిక్రమించి పశువుల రవాణా చేసే వాహనాలను సీజ్ చేయడంతో పాటు,యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

**- ఎంఈఓ జి. అనితాదేవి**

**- మునిసిపల్ ఛైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి.వైస్ ఛైర్మన్ సునీతా రవీందర్ రెడ్డి**



**నమస్తే భారత్ :-మరిపెడ**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మన మరిపెడ మున్సిపల్ వార్డ్ కౌన్సెలర్స్ మరియు సర్పంచులకు వర్క్ షాప్ / అవగాహనా సదస్సు ఎంఈఓ జి. అనితాదేవి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధులుగా మునిసిపల్ ఛైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి , వైస్ ఛైర్మన్ సునీతా రవీందర్ రెడ్డి ప్రత్యేక అతిధులుగా ఎంపీడీఓ మునిసిపల్ కమీషనర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యా వనరుల కేంద్ర స్టాఫ్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు, మరిపెడ మునిసిపల్ వార్డ్ కౌన్సెలర్స్ హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ లో ప్రస్తుతం తెలంగాణా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు, వచ్చే విద్యా సంవత్సరం నుండి నూతనంగా ప్రారంభించబోయే కార్యక్రమాలు, అల్పాహార పథకం, స్కూల్ విద్యార్థులకు అందించే వెల్కమ్ కిట్, తెలంగాణా పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా స్కూల్స్ వంటి వాటిపై వివరించడం జరిగింది. విద్యాభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర , సమాజ భాగస్వామ్యము, కీలక బాధ్యతలపై అవగాహన కలిగించడం జరిగింది. హాజరైన అందరికీ హ్యాండ్ బుక్ తో కూడిన కిట్స్ అందించడమైనది.

# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి.

**- రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి**

**- మొక్కజొన్న కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన**

**- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్**







**నమస్తే భారత్:భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఇల్లందు వ్యవసాయ కమిటీ, చల్లసముద్రం, టేకులపల్లి, బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి కొనుగోలు, నిల్వ, లోడింగ్, రవాణా ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు మొదటగా ఇల్లందు వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ నిల్వ ఉంచిన మొక్కజొన్న బ్యాగులు, కొనుగోలు వివరాలు, గోదాముల సామర్థ్యం, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 54 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ కమిటీ ప్రాంగణంలోని గోదాముల్లో సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు గాను స్థానిక కూలీల ద్వారా అదనపు లోడింగ్ పనులు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు తెలియజేయగా, రోజువారీ చెల్లింపులు వెంటనే చేపట్టి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, నిల్వ స్థలాల కొరత నివారణకు గిరిజన భవనాలు, కళాశాలల ఫంక్షన్ హాల్స్ వంటి ప్రత్యామ్నాయ ప్రదేశాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. రవాణా ప్రక్రియ వేగవంతం చేసేందుకు ట్రాక్టర్లు,
డీసీఎంలను కూడా వినియోగించుకోవాలని సూచించిన కలెక్టర్, రెండు రోజుల్లో లోడింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేపల్లెవాడలోని చల్లసముద్రం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడం, గన్ని బ్యాగుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా రవాణా శాఖ అధికారులతో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని బ్యాగుల కొరతపై డీఎం మార్క్ఫెడ్ అధికారులతో మాట్లాడి వెంటనే 50 వేల గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 17 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.
కొమరారం కొనుగోలు కేంద్రంలోని నిల్వలను కూడా కారేపల్లి గోదాములకు తరలిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కారేపల్లిలో 5 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉన్నందున అక్కడ నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.టేకులపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ టేకులపల్లి వ్యవసాయ కమిటీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం లోని మొక్కజొన్న నిల్వలు, రవాణా సదుపాయాలు, హమాలీల అందుబాటు, గోదాముల పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.
కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం 148 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని అధికారులు తెలపగా, రవాణా కోసం తగినన్ని లారీలు ఏర్పాటు చేసి నిల్వల తరలింపును వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో సుమారు 6 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. రవాణా ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్, గత మూడు రోజులుగా ట్రాక్టర్లతో కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉన్నామని రైతులు తెలియజేయగా, వెంటనే స్పందించి ట్రాక్టర్లలో ఉన్న మొక్కజొన్నను కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తగినన్ని గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి నరేందర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా కోదాడ మార్కెట్ యార్డుకు మొక్కజొన్న తరలిస్తున్నట్లు వివరించారు. ప్రత్యామ్నాయ నిల్వల కోసం టేకులపల్లి ఉన్నత పాఠశాలలో తాత్కాలిక నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా పెట్రాల చిలక గ్రామంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన రెండు గోదాములు ఉండగా, వాటికి 10 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు వివరించారు. వెంటనే ఆ గోదాములను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన అనుమతులు పొందాలని, తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# కూలి,భూమి,ఉపాధి, రక్షణకై పోరాడాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య**





**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండేపూడి మేజర్ గ్రామపంచాయతీలో వ్యవసాయ కార్మిక సంఘం మండల 10 వా మహాసభ నిర్వహించడం జరిగిందని ఈ సమావేశానికి గుండ గాని మధుసూదన్ అధ్యక్షతన వీరయ్య పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన ఇచ్చిన హామీలూ గ్రామీ ణ పేదలకి నెలకి 2500 రూపాయలు ఇస్తామణి చెప్పారు కానీ నెరవేర్చలేదు అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన ధరలకు కనుకూలంగా కూలీల రేట్లు రోజుకు కనీసం 600 రూపాయలు ఇవ్వాలన్నారూ, ప్రతి గ్రామీణ పేదలకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వంలో ఇచ్చిన హామీలో భాగంగా సంవత్సరానికి ఒకసారి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 12,000 రూపాయలు అకౌంట్ లో ఇవ్వాలన్నారు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీల అమలు చేయకపోతే పేదలందరికీ కురగట్టి దశలవారీగా వారిగా ఉద్యమాల నిర్వహించి హామీలు అమలు అయ్యేవరకు పోరాడుతామన్నారుఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, తాటికొండ అనంత చారి, భయ్యా నీరజ, తాళ్ల ఎల్లమ్మ, పగిళ్ల సత్యం, గుండ గాని పద్మ, బోడపాట్ల లచ్చమ్మ, ఎం అమీనా, బయ్య ప్రమీల, వడ్లకొండ తిరుపమ్మ పద్మావత్ రామి తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టు ఆలయంలో మౌలిక సదుపాయాలు శూన్యం అధికారుల నిర్లక్ష్యం

**టి ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబాబు**





**నమస్తే భారత్ :-మరిపెడ**
టి ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద బోయిన వీరబాబు ఏప్రిల్ 20వ తారీకు నాడు తొర్రూర్ మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మాలాధారణ ధరించి మే 11న ఇరుముడి కట్టుకొని వీరాంజనేయ స్వామికి నైవేద్యం సమర్పించారు భక్తిశ్రద్ధలతో అనంతరం భజన కార్యక్రమంలో వీరబాబు పాల్గొన్నారు అనంతరం వీరబాబు వేములవాడ రాజనను దర్శనం చేసుకుని కొండగట్టుకు బయలుదేరారు.మే 12న చేరుకున్నారు పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు మే 13న మాలాధారణ స్వామివారి దేవస్థానం సన్నిధిలో సమర్పించిన అనంతరం వీరబాబు శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకున్నారు అనంతరం వీరబాబు ధర్మపురి దేవస్థానానికి బయలుదేరారు అక్కడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న అనంతరం వారు మాట్లాడుతూ కొండగట్టు ఆలయంలో భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్న అధికారులు ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా అధికారులు దర్శనానికి మినిమం 5 గంటలు సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అధికారుల నిర్లక్ష్యం వల్లనే కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మరొకసారి ఈ విధమైన ఏర్పాటు చేయకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి భక్తులకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వీరబాబు డిమాండ్ చేశారు రాష్ట్రంలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని విద్య అనేది అంగట్లో సరుకు లాగా మారకుండా విద్యా అనేది అందరికీ అందే విధంగా చూడాలని వీరబాబు శ్రీ ఆంజనేయ స్వామిని వేడుకున్నారని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో గురు స్వామి అంజి ప్రవీణ్ నాగయ్య సంజీవ కుమార్ లాలు బావ సింగ్ కిరణ్ సంజయ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు వృత్తి శిక్షణలు అందించాలి: టీజీ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి. యం







**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
ఐటీడీఏ ఆధ్వర్యంలో నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణలు అందించి జీవనోపాధి పెంపొందించుకోవడానికి జి పి తండాలవారీగా యువతీ యువకులను గుర్తించి దానికి సంబంధించిన ప్రతిపాదనలో సోమవారం నాటికి సమర్పించాలని తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి.యం సంబంధిత ఐటిడిఏ పీవో లకు ఆదేశించారు. బుధవారం నాడు హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ నుండి అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి ట్రైకర్ జిఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్ మరియు ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏల వారీగా గిరిజన యువతి యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ వైటిసి ద్వారా నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు వివిధ రకాల వృత్తి నైపుణ్యాల శిక్షణలు ఉచిత వసతి సౌకర్యాలు కల్పించి అందించడానికి అనువుగా ఉండే భవనాలను గుర్తించాలని, భవనాలలో శిక్షణ తీసుకునే యువతీ యువకులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతి ఐటీడీఏకు 2300 యువతీ యువకులకు అప్పరేల్ మేడ్ అండ్ హోం ఫర్నిచర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 400, బ్యూటీ మరియు వెల్నెస్ 250, అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 750, అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 250, టూరిజం మరియు హాస్పిటలిటి 400, నిమ్స్ ఎమ్మెస్ ఎం ఇ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 250 మంది గిరిజన యువతి యువకులకు తప్పనిసరిగా నైపుణ్యాల శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఏజెన్సీ మండలాలలోని గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను సంబంధిత మండల అధికారులు అలాగే లోకల్ రిప్రజెంటేటివ్ పర్సన్లను ఎంపిక చేసుకొని నిరుద్యోగులైన యువతను గుర్తించి తప్పనిసరిగా శిక్షణలు అందించే విధంగా దానికి సంబంధించిన ప్రతిపాదనలతో పాటు వైటీసీలలో మైనర్ రిపేర్లకు సంబంధించిన వివరాలు కూడా సిద్ధం చేయాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని ఐటీడీఏ పరిధిలోని వైటీసీలలో తప్పనిసరిగా యువతీ యువకులకు స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వైటీసీలు అందుబాటులో లేని చోట ప్రవేట్ భవనాలను గుర్తించి శిక్షణలు అందించేలా చూడాలని అన్నారు.

ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను ఉపాధి అవకాశాలు కల్పించడానికి సోషల్ మీడియా మరియు పత్రికా ప్రకటనల ద్వారా సమాచారం అందించడం జరిగిందని, అలాగే స్థానిక ఎంపీడీవోల ద్వారా ఉపాధి అవకాశాల ప్రకటనలు జారీ చేసి యువతీ యువకులను గుర్తించడం జరుగుతుందని, ప్రస్తుతం వై టి సి ఇల్లందు భద్రాచలంలో అందుబాటులో ఉన్నాయని ఖమ్మంలో ప్రైవేట్ భవనంలో శిక్షణ అందించడానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని, దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పూర్తిస్థాయిలో సిద్ధం చేశామని, 220 మంది గిరిజన యువతి యువకులు సిద్ధంగా ఉన్నారని ఈ నెలలో తప్పనిసరిగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తామని అలాగే ఇంకా 360 మంది గిరిజన యువతి యువకులను గుర్తిస్తామని అన్నారు. ఈనెల 14 నుండి 18వ తేదీ వరకు వై టి సి ఇల్లందు, చర్ల ,దుమ్ముగూడెం గుండాల, టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయాలలో ఓబులేషన్ క్యాంపులు ప్రారంభించి నైపుణ్యాల శిక్షణలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మని అలాగే ఈ నెల చివరి నాటికి వై టి సి భద్రాచలం, ఇల్లందులలో 12 బ్యాచులకు కలిపి 360 మందికి నైపుణ్యాల శిక్షణలో ప్రారంభిస్తామని అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలోని గిరిజన మహిళలు కుట్టు శిక్షణా మరియు ఎంబ్రాయిడరింగ్ శిక్షణ తమ గ్రామాలలోనే బ్యాచుల వారీగా అందించాలని కోరుతున్నందున దానికి తప్పనిసరిగా అనుమతి ఇచ్చినచో శిక్షణ అందిస్తామని పిఓ తెలుపగా దానికి సంబంధించిన వివరాలు ప్రతిపాదనలలో పొందుపరిచి సమర్పించాలని డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వై టి సి ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ అక్రిడేషన్ కార్డు అందుకున్న డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు

**- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఘన సత్కారం**











**నమస్తే భారత్ షాద్ నగర్ మే 13:**
క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఇంగ్లీష్ డైలీ రాష్ట్ర స్పెషల్ కరస్పాండెంట్, ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడేషన్ కార్డు అందజేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆయన అక్రిడేషన్ కార్డును ఘనంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజం సమాజానికి దిక్సూచి వంటిదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ బాధ్యతాయుత పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ స్థాయి సమస్యలను సమర్థవంతంగా ప్రజల దృష్టికి తీసుకువస్తూ విశ్వసనీయతను సంపాదించుకున్న డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావం, నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ చీఫ్ ఎడిటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు సంస్థకు గర్వకారణమని అన్నారు. నిబద్ధత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యంతో వార్తలను అందిస్తూ మీడియా రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. రాష్ట్ర అక్రిడేషన్ కార్డు మా సంస్థ ద్వారా ఆయనకు మూడోసారి లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా సంస్థ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలకు, జర్నలిజం పట్ల ఆయన చూపుతున్న అంకితభావానికి ఇది నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రెస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తారని అన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను బాధ్యతాయుతంగా ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు నిజాయితీ, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా మంచి గుర్తింపు పొందారని అభినందించారు. అక్రిడేషన్ కార్డును ప్రెస్ అకాడమీ చైర్మన్ చేతుల మీదుగా అందుకోవడం తనపై మరింత బాధ్యతను పెంచిందని డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు తెలిపారు. ప్రజా సమస్యలపై మరింత సమర్థవంతంగా స్పందిస్తూ జర్నలిజం విలువలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీనియర్ జర్నలిస్ట్ నగేష్ కొర్ర, సెక్రటేరియట్ జర్నలిస్ట్ శ్రీకాంత్ , డెస్క్ ఇంచార్జ్ కిరణ్, నందిగామ జర్నలిస్ట్ సురేందర్, పలువురు జర్నలిస్టులు, మీడియా , ప్రెస్ అకాడమీ అధికారులు పాల్గొని డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను నివారించడంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర డిజిపి శ్రీ సి.వి. ఆనంద్

**- వీడియో కాన్ఫెరెన్స్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి.ఆనంద్ ఐపిఎస్ బుధవారం జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల ఎస్పీలు,పోలీస్ కమిషనర్లు, అదనపు డీసీపీలు,ఏసీపీ/డిఎస్పీ లు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి గారు మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో,పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ముఖ్యంగా ప్రార్థనా స్థలాలు,ఈద్గాలు,మసీదులు,ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పండుగ రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి,వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఈద్గాల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు ,ట్రాఫిక్ మళ్లింపులు, అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులు లేదా వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని డిజిపి గారు సూశించారు.ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాకుండా మత పెద్దలు,ప్రజాప్రతి నిధులు,శాంతి కమిటీ సభ్యులతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణంలో పండుగను జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు.ఇప్పటికే ఏర్పాటు చేసిన చెక్పోస్టులలో 24/7 సిబ్బంది విధులు నిర్వహించాలని,పోలీస్ సిబ్బంది,మునిసిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులతో సమన్వయం పాటిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు. పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని డిజిపి సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎస్పీ గారితో పాటు కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పాల్వంచ సీఐ సతీష్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో వేగం పెంచాలి--రైతుల ప్రయోజనాలే పరమావధిగా యంత్రాంగం పనిచేయాలి:జిల్లా కలెక్టర్ అంకిత్





**నమస్తేభారత్:టేకులపల్లి,మే 13** జిల్లాలో ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న రైతన్నలకు అండగా నిలవాలని,కొనుగోలు కేంద్రాల వద్ద వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.బుధవారం టేకులపల్లి మండలంలోని వివిధ కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి,క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా సమీక్షించారు.గన్ని బ్యాగుల లభ్యత నుంచి రవాణా సౌకర్యాల వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్,యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.తొలుత టేకులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.అక్కడ ఇప్పటికే రైతుల నుంచి సేకరించిన సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉండటాన్ని ఆయన గమనించారు.ఇంత భారీ మొత్తంలో నిల్వలు ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ,రవాణా ప్రక్రియలో జాప్యాన్ని నివారించాలని సూచించారు.ప్రస్తుతం ఈ నిల్వలను సూర్యాపేట జిల్లాలోని కోదాడ మార్కెట్ యార్డుకు తరలిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.దూరం మరియు సమయాన్ని పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్,స్థానికంగానే ప్రత్యామ్నాయ నిల్వ కేంద్రాలను అన్వేషించాలని ఆదేశించారు.టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణను తాత్కాలికంగా మొక్కజొన్న నిల్వలకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.పెట్రాం చిలక గ్రామంలో అందుబాటులో ఉన్న రెండు భారీ గోదాములను(10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం)తక్షణమే వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు.దీనికి సంబంధించి అవసరమైన సాంకేతిక అనుమతులను గంటల వ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోవడానికి ప్రధాన కారణం రవాణా వాహనాల కొరత అని గుర్తించిన కలెక్టర్,రవాణా శాఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అదనపు లారీలను కాంట్రాక్టర్ల ద్వారా సమకూర్చుకోవాలని,అవసరమైతే ప్రైవేట్ వాహనాలను కూడా వినియోగించాలని సూచించారు.టేకులపల్లి కేంద్రంలో ప్రస్తుతం ఉన్న 148 మంది హమాలీలు నిరంతరాయంగా షిఫ్టుల వారీగా పనిచేసేలా చూడాలని,లోడింగ్ ప్రక్రియలో ఎక్కడా విరామం ఉండకూడదని స్పష్టం చేశారు.అనంతరం కలెక్టర్ బోడు గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.అక్కడ సుమారు 6,000బ్యాగులు నిల్వ ఉన్నాయి.అక్కడ వేచి ఉన్న రైతులు తమ గోడును కలెక్టర్‌కు వెళ్లబోసుకున్నారు.”మూడు రోజులుగా ట్రాక్టర్లతో ఇక్కడే పడిగాపులు కాస్తున్నాం,తూకం వేయడంలో జాప్యం జరుగుతోంది”అని రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.రైతుల సమస్యలపై తక్షణమే స్పందించిన కలెక్టర్”రైతు ట్రాక్టరుతో కేంద్రానికి వచ్చిన కొన్ని గంటల్లోనే తూకం పూర్తి కావాలి.బోడు కేంద్రంలోని నిల్వలను తక్షణమే కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించండి.ఏ రైతు కూడా తన పంటను కాపాడుకోవడానికి రాత్రిపూట కొనుగోలు కేంద్రాల వద్ద నిద్రపోయే పరిస్థితి రాకూడదు.”కలెక్టర్ అంకిత్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ ద్వారా తగినన్ని గన్ని బ్యాగులను ప్రతి కేంద్రానికి ముందుగానే చేరవేయాలి.బ్యాగులు లేవనే కారణంతో కొనుగోళ్లు ఆపకూడదు,ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తూనే,రైతులకు అవగాహన కల్పించాలి.తూర్పారబట్టే యంత్రాలను అందుబాటులో ఉంచాలి.తూకంలో ఎలాంటి మోసాలకు తావులేకుండా సివిల్ సప్లై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి.ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు చలువ పందిళ్లు,తాగునీరు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలి,ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా సాగాలి.మొక్కజొన్న కొనుగోలు అనేది కేవలం ఒక శాఖకు సంబంధించిన అంశం కాదని,ఇది వ్యవసాయ,మార్కెటింగ్,రెవెన్యూ,సహకార మరియు రవాణా శాఖల ఉమ్మడి బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు.అధికారులు ఏసీ గదులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని హెచ్చరించారు.రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను అమ్ముకోవద్దని,ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,మార్కెటింగ్ అధికారి నరేందర్,మండల తహశీల్దార్,ఎంపీడీవో,పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు మరియు ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిఠాపురం టెన్త్ టాపర్లకు పవన్ కల్యాణ్ భరోసా.. ఉచిత ఉన్నత విద్యకు ముందుకొచ్చిన విద్యా సంస్థలు

**పిఠాపురం, మే13 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గ విద్యార్థులకు శుభవార్త తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి పరీక్షల్లో 580కు పైగా మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్య అందించేందుకు చర్యలు ప్రారంభించారు. విద్యారంగంలో పిఠాపురాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు.31 మంది టాపర్లకు ప్రత్యేక అవకాశం..పిఠాపురం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది పదిపరీక్షల్లో 580కు పైగా మార్కులు సాధించిన మొత్తం 31 మంది విద్యార్థులను గుర్తించారు. వీరికి ఇంటర్ నుంచి ఉన్నత విద్య వరకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ప్రత్యేకంగా ముందుకొచ్చింది. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలో ఆపకుండా ఉండేందుకు పూర్తి స్థాయి విద్యా భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.విద్యార్థుల ఆసక్తికి తగ్గ కోర్సుల ఎంపిక..విద్యార్థుల ప్రతిభ, ఆసక్తి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని కోర్సులను ఎంపిక చేసేలా ప్రత్యేక విధానం రూపొందించారు. ఇంజినీరింగ్, మెడిసిన్, సైన్స్, కామర్స్, ఆర్ట్స్ వంటి విభాగాల్లో విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులను ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. ప్రతి విద్యార్థికి కౌన్సెలింగ్ నిర్వహించి, వారి సామర్థ్యానికి తగిన విద్యా మార్గదర్శకత్వాన్ని అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.పవన్ కల్యాణ్ చొరవతో ముందుకొచ్చిన విద్యా సంస్థలుఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో పలు ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యాయి. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచిత సీట్లు, హాస్టల్ సదుపాయం, పుస్త కాలు, ఇతర విద్యా అవసరాలను



అందించేందుకు విద్యా సంస్థలు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.పిఠాపురాన్ని రోల్ మోడల్గా తీర్చిదిద్దే లక్ష్యంపిఠాపురం నియోజ కవర్గాన్ని విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, ఉపాధి వంటి అన్నిరంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయాలనే దిశగా పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేకంగా విద్యారంగంపై దృష్టి సారిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెర ుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ఉన్నత విద్య అందించాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందంఈ నిర్ణయంతో పిఠాపురం ప్రాంతంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహం లభించడం అభిన ందనీయమని పలువురు పేర్కొంటున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయో గకరమని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.


# వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ రద్దు



**అమరావతి :** డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసులో బెయిల్పై ఉండి సాక్షులను బెదిరించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ను రాజమహేంద్రవరం ప్రత్యేక న్యాయస్థానం రద్దు చేసింది. అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపుతానని సాక్షులను బెదిరించడంతో బాధితులు ఫిర్యాదు మేరకు గత నెల 24న కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు అరెస్టు చేయగా ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. సాక్షులను బెదిరించడాన్ని తీవ్రంగా పరిగణించిన కోర్టు ఆధారాలతో నిరూపణ కావడంతో బెయిల్ రద్దు చేసింది. పోలీసుల తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు వాదనలు వినిపించారు. బెయిల్ రద్దుతో హత్య కేసు విచారణ పూర్తయ్యే వరకు ఎమ్మెల్సీ అనంతబాబు జైలులోనే ఉండ నున్నారు. కాగా ఈనెల 20 నుంచి సుబ్రహ్మణ్యం హత్య కేసు రెగ్యులర్ విచారణ ప్రారంభించనున్నట్లు

# సాఫ్ట్‌వేర్ గిమ్మిక్కులతో టీటీడీ వెబ్‌సైట్ హైజాక్.. క్షణాల్లో టికెట్లు బుక్ చేసి.. అదనంగా 3వేలు వసూలు!

**తిరుమల :** తిరుమల శ్రీవారి టికెట్ల బుకింగ్‌లో అక్రమాలు వెలుగుచూశాయి. ట్రావెల్ ఏజెంట్లు సాఫ్ట్‌వేర్ గిమ్మిక్కులతో టీటీడీ వెబ్‌సైట్‌ను హైజాక్ చేసి, సామాన్య భక్తుల కంటే ముందే టికెట్లు బుక్ చేస్తున్నట్లు తెలిసింది. అలా బుక్ చేసిన ఒక్కో టికెట్‌పై రూ.3వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు బయటపడ్డాయి. దీంతో టీటీడీ విజిలెన్స్ విభాగం రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించింది.శ్రీవాణి ట్రస్టుకు విరాళం ఇచ్చే భక్తుల కోసం టీటీడీ ప్రతిరోజు ఆన్‌లైన్‌లో 800 టికెట్లను జారీ చేస్తుంది. అయితే పలువురు ప్రైవేటు నెట్ సెంటర్లు, ట్రావెల్ ఏజెంట్లు అందులోని లొసుగులను ఆసరాగా చేసుకున్నారు. ఆటోఫిల్లింగ్, తదితర థర్డ్ పార్టీ సాఫ్ట్‌వేర్లను ఉపయోగించి, టికెట్లను వేగంగా బుక్ చేస్తున్నారు. ఈ టూల్స్ ద్వారా అధికారిక వెబ్‌సైట్ పూర్తిస్థాయిలో లోడ్ అవ్వకముందే సమాచారాన్ని సర్వర్‌లో పంపుతున్నారు. భక్తుల ఆధార్ వివరాలను ముందే సేకరించి సాఫ్ట్‌వేర్‌లో సిద్ధంగా ఉంచడంతో సామాన్య భక్తుల కంటే వేగంగా




వీరు బుకింగ్ పూర్తి చేస్తున్నారు. ఇలా రోజుకు 400 నుంచి 500 టికెట్లను బుక్ చేసి పక్కదారి పట్టిస్తున్నారు. రూ.10,500 లభించే శ్రీవాణి టికెట్లను రూ. 3,500కు అక్రమంగా విక్రయిస్తున్నారు.చెన్నైకి చెందిన పద్మావతి ట్రావెల్స్ అనే సంస్థ శ్రీవాణి టికెట్లను అక్రమంగా విక్రయిస్తుందని వచ్చిన ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు. దీనిపై ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్ విభాగానికి లేఖ రాశారు. ఒకే ఐపీ అడ్రస్ నుంచి, ఒకే మొబైల్ నంబర్‌పై పెద్ద సంఖ్యలో టికెట్లు బుక్ అయ్యాయా? ప్రైవేటు వ్యక్తులకు భక్తుల ఆధార్ డేటా ఎలా అందుతోంది? లోపల చేస్తున్నారు.

# నా కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదు: రఘురామ

**పశ్చిమగోదావరి జిల్లా మే 13 :** వైసీపీ హయాంలో తనపై నమోదైన కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారు. ఈ కేసుపై తాను పట్టువదలని విక్రమార్కుడిలా న్యాయం కోసం ప్రయత్నిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఈరోజు (బుధవారం) పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేపు (గురువారం) తన పుట్టినరోజు అని.. తన కేసు రేపటికి ఐదేళ్లు అవుతుందని తెలిపారు. తన కేసులో మూడో ముద్దాయిగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని ప్రస్తావించారు .శరవేగంగా పోలవరం పనులు..మొదటి ము ద్దాయి విచారణకు రాయల్‌గా వచ్చి రాయల్‌గా వెళ్లిపోయారని రఘురామ విమర్శించారు. రెండో ముద్దాయిని, మూడో ముద్దాయిని ఇంకా విచారణకు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ఈ కేసులో జగన్ రెడ్డి, సునీల్ కుమార్ పేర్లు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని తెలిపారు. 2027 జూన్‌లో పోలవరం పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. పోలవరంతో పాటు తన కస్టోడియల్ టార్చర్ కేసును కూడా పూర్తి చేస్తారనే నమ్మకం తనకు ఉందని చెప్పుకొచ్చారు.మహాసేన రాజేశ్‌తో మాట్లాడుతా..తనపై మహాసేన రాజేశ్ పెట్టిన పోస్టును చూశానని తెలిపారు. జగన్ రెడ్డిని ఇప్పటివరకు తాను



ఎందుకు ప్రశ్నించలేదని రాజేశ్ అడిగారని చెప్పారు. ఈ విషయంపై ఆయనతో మాట్లాడతానని అన్నారు. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే ఆయన చేసిన దారుణాల గురించి తాను మాట్లాడానని చెప్పుకొచ్చారు. రచ్చబండ ద్వారా జగన్ రెడ్డిని ఓడించే వరకు మాట్లాడానని తెలిపారు. ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారని విమర్శించారు. ఇంకా జగన్ గురించి తాను మాట్లాడేది ఏముందని రఘురామ ప్రశ్నించారు.

# ట్రాఫిక్ ఎస్సై హరిప్రసాద్ సర్వీస్ నుంచి తొలగింపు.. గతంలో మంత్రి లోకేష్ దృష్టికి, ఇప్పుడు ఉద్యోగమే పోయింది

**అమరావతి :** ఆయన్ను సర్వీస్ నుంచి తొలగిస్తూ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై హరిప్రసాద్ వరుసగా వివాదాల్లో చిక్కుకున్నారు.. ఓసారి సస్పెండ్ కూడా అయ్యారు. అయినా సరే తీరు మార్చుకోలేదు.. తాజ్జగా ఓ యువతికి సంబంధించిన వివాదంలో ఉద్యోగాన్ని పోగొట్టుకున్నారు. గతంలో ఎస్సై హరిప్రసాద్ వివాదం మంత్రి లోకేష్ దృష్టికి కూడా వెళ్లింది.ఏపీలో కొందరు పోలీసులు తీరు వివాదాస్పదం అవుతోంది.. ఇటీవల కాలంలో కొందరు పోలీసులు వివాదాల్లోకి చిక్కుకుని కష్టాలు కొని తెచ్చుకున్నారు. తాజాగా కర్నూలులో ఓ ఎస్సై ఏకంగా ఉద్యోగం పోగొట్టుకున్నారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఎస్సై హరిప్రసాద్‌ను సర్వీస్ నుంచి తొలగించారు. ఈ మేరకు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. కడప జిల్లాకు చెందిన హరిప్రసాద్ 2012 బ్యాచ్ ఎస్సై.. ఆయన నంద్యాల జిల్లాలో ఎక్కువ రోజులు విధుల్లో ఉన్నారు. హరిప్రసాద్‌ను వరుసగా వివాదాలు





చుట్టుముట్టాయి.హరిప్రసాద్ గతంలో ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్నప్పుడు ఓ ట్రాక్టర్ డ్రైవర్ సంచలన ఆరోపణలు చేశారు. తనను ఎస్సై వేధిస్తున్నారంటూ సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్యాయత్నం చేసి ఆ వీడియోను మంత్రి లోకేష్‌కు పంపారు. ఈ అంశం వివాదాస్పదం కావడంతో వెంటనే స్పందించి డీజీపీ ఎస్సై హరిప్రసాద్‌ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. కొంతకాలానికి ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయగా.. చిత్తూరు జిల్లాలో ఎస్సైగా పనిచేశారు. ఆ తర్వాత ఇటీవల కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా వచ్చారు. కర్నూలులో ఆయన మరో వివాదంలో చిక్కుకున్నారు.ఎస్సై హరిప్రసాద్‌కు ఓ యువతి పరిచయం కాగా.. ఆమెకు మాయమాటలు చెప్పి ట్రాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వీరిద్దరు మూడేళ్ల పాటూ సన్నిహితంగా ఉన్నారు.. ఆ తర్వాత ఆ యువతి ఎస్సై గురించి తెలిసి దూరం పెట్టింది. ఆ యువతికి వివాహం నిశ్చయం కాగా.. ఈ విషయం తెలిసి ఎస్సై ఆమెను వేధించడంతో పాటుగా బెదిరింపులకు దిగాడు. పాపం ఆ యువతి ఎస్సైతో దిగిన వ్యక్తిగత ఫోటోలను.. ఆమె పెళ్లి చేసుకోబోయే యువకుడికి పంపడంతో పెళ్లి ఆగిపోయింది. దీంతో యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు విచారణ జరిపి ఎస్సై తప్పు ఉందని తేలడంతో ఏకంగా సర్వీసుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్య విషయంలో ఎస్సై హరిప్రసాద్ గురించి మంత్రి లోకేష్ దృష్టికి వెళ్లింది.. సస్పెండ్ కూడా అయ్యారు. అయినా సరే ఎస్సై తన ప్రవర్తన మర్చికోలేదు.. ఇప్పుడు పోగొట్టుకున్నారు.

# పోక్సో కేసులో మహిళకు ఐదేళ్ల జైలుశిక్ష



**అమరావతి :** పోక్సో కేసులో ఓ మహిళకు ఐదేళ్ల జైలుశిక్ష పడింది. ఒంగోలులో బాలిక పట్ల అసహజంగా ప్రవర్తించిన కేజీబీవీ ప్రత్యేకాధికారిణికి ప్రకాశం జిల్లా ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శైలజ జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించారు .ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు అందించిన వివరాల ప్రకారం.. 2018లో ఓ విద్యార్థిని పట్ల అదే విద్యాలయంలో ప్రత్యేకాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న మహిళ అసభ్యంగా ప్రవర్తించింది. బాలికను భయపెట్టి తన గదిలోకి తీసుకెళ్లి.. పోర్న్ వీడియోలు చూపించేది. అవి చూసి ఏడుస్తుంటే కొట్టి తనతో అసభ్యంగా వ్యవహరించింది. ఆ వేధింపులు తాళలేక బాలిక ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. వారి సాయంతో అదే ఏడాది జూన్ 26వ తేదీన మద్రిపూడి పోలీసులకు ఫిర్యాదు చేసింది.బాధిత బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితురాలిపై కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. తాజాగా ఆమెపై నేరం రుజువు కావడంతో ఐదేళ్ల జైలుశిక్ష, రూ.25వేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది.

# అమెరికాలో ఇండియానా స్టేట్‌లో అటార్నీగా టీడీపీ ఎమ్మెల్సీ కుమారుడు.. సరికొత్త రికార్డ్, ఎవరీ సాయిశ్రీనివాస్‌రెడ్డి?




**అమరావతి :** అమెరికాలో టీడీపీ ఎమ్మెల్సీ కుమారుడు అదరగొట్టారు. ఇండియానా స్టేట్ లైసెన్స్‌డ్ అటార్నీ (న్యాయవాది)గా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీనివాస్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి కుమారుడు. అంతేకాదు శ్రీనివాస్ రెడ్డి తొలి ప్రయత్నంలోనే ఈ ఘనత సాధిం చారు. ఇండియా, అమెరికాలో ఒకేసారి లీగల్ ప్రాక్టీస్ అర్హత సాధించారు. సాయి శ్రీనివాస్ రెడ్డిని అభినందిస్తూ మంత్రి నారా లోకేష్ ట్వీట్ కూడా చేశారు.అమెరికాలో తెలుగు యువకుడు సత్తా చాటారు.. కడప జిల్లా పులివెందులకు చెందిన భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి ఇండియానా స్టేట్ లైసెన్స్‌డ్ అటార్నీ (న్యాయవాది) గా ప్రమాణ స్వీకారం చేశారు. సాయి శ్రీనివాస్ టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి కుమారుడు. అంతేకాదు శ్రీనివాస్ రెడ్డి తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని మంత్రి నారా లోకేష్ అభినందించారు. శ్రీనివాస్ రెడ్డి అమెరికాలోని ఇండియానా స్టేట్‌లో అటార్నీగా ప్రమాణ స్వీకారం చేయడం తెలుగు జాతి గర్వించే విషయమన్నారు. తొలి ప్రయత్నంలోనే ఈ ఘనత సాధించారని ప్రశంసించారు. 25 ఏళ్ల వయసులోనే మాస్టర్ ఆఫ్ లా పూర్తిచేశారని ట్వీట్ చేశారు.'భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు. మన టీఎన్ఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పులివెందుల వాసి సాయి శ్రీనివాస్ రెడ్డి 25 ఏళ్ల వయసులో, తన మొదటి ప్రయత్నంలోనే అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో అధికారికంగా లైసెన్స్ పొందిన న్యాయవాదిగా (ఇండియానా స్టేట్ లైసెన్స్‌డ్ అటార్నీ) ప్రమాణ స్వీకారం చేయడం యావత్ తెలుగు సమాజానికి ఎంతో గర్వ కారణం. శ్రీనివాస్ రెడ్డి కేవలం 25 ఏళ్లకే ఇండియాలో, అమెరికాలో లైసెన్స్ పొందారు. శ్రీనివాస్ రెడ్డి చాలా అరుదైన ఘనత సాధించారు' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. భూమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అలయన్స్ యూనివర్సిటీ నుంచి బీబీఏ, చదివారు.

# ఏపీ నుంచి అరుణాచలం వెళ్లే భక్తులకు శుభవార్త.. మరో ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చేసింది, ఆగే స్టేషన్‌లు ఇవే

**అమరావతి :** రైల్వే అధికారులు ఏపీ ప్రజలకు తీపికబురు చెప్పారు.. అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ఎక్స్‌ప్రెస్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చారు. . గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను (1726 1/17262) రైలును తిరుచిరాపల్లి వరకు పొడిగించారు. ఈ రైలు తిరువణ్ణామలై మీదుగా శ్రీరంగం వరకు వెళుతుంది. ఈ మేరకు రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే గుంతకల్లు నుంచి రెండు రైళ్లు ప్రారంభం అయ్యాయి. తెలుగు రాష్ట్రాల నుంచి తమిళనాడులోని అరుణాచలం (తిరువణ్ణామలై) వెళ్లే భక్తులకు రైల్వే అధికారులు తీపికబురు చెప్పారు. ఎంతో కాలంగా భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌కు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను (17261/17262) తమిళనాడులోని తిరుచిరాపల్లి (తిరుచ్చి) వరకు పొడిగించినట్లు రైల్వేశాఖ తెలిపింది. ఎంతోకాలంగా ఈ రైలును అరుణాచలం వెళ్లే భక్తుల కోసం పొడిగించాలని కోరుతున్నారు.. మొత్తానికి ఆమోదం వచ్చింది. దీంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ రైలు ఇకపై గుంటూరులో ప్రారంభమై.. నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం రోడ్డు, కంభం, గిద్దలూరు, నంద్యాల, బనగానపల్లె, కోయిలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల, కమలాపురం, నందలూరు, రాజంపేట, కోడూరు, రేణిగుంట, తిరుపతిలో ఆగుతుంది. మళ్లీ అక్కడి నుంచి పాకాల, చిత్తూరు, కాట్పాడి, వెల్లూరు, అరణి రోడ్డు, పోలూ రు, తిరువణ్ణామలై, తిరుక్కోవైలూరు, విల్లుపురం, వ్రిద్ధాచలం, అరియలూరు, శ్రీరంగం మీదుగా తిరుచిరాపల్లి (తిరుచ్చి) చేరుకుంటుంది.భక్తులు ఈ రైలులో వెళ్లి తమిళనాడులోని వెల్లూరు ప్రసిద్ధ గోల్డెన్ టెంపుల్ (శ్రీపురం మహాలక్ష్మి ఆలయం)



దర్శనం చేసుకోవచ్చు. అలాగే తిరువణ్ణామలైలో అరుణాచలేశ్వరుడిని దర్శించుకోవచ్చు. శ్రీరంగంలోని రంగనాథస్వామి క్షేత్రానికి వెళ్లొచ్చు. మరోవైపు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ చెన్నై జిల్లాలోని పెరంబూర్, తిరుచ్చి జిల్లాలోని తిరుచ్చి ఈస్ట్ నుంచి పోటీచేశారు. ఆయన పెరంబూర్ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతూ తిరుచ్చి ఈస్ట్ నుంచి మాత్రం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు.మరోవైపు గుంతకల్లు మీదుగా రెండు రైళ్లు ప్రారంభమయ్యాయి. గుంతకల్లు నుంచి మార్కాపూర్ వెళ్లే ప్యాసింజరు రైలు (57407), విశాఖపట్నం టు గుంతకల్లు (18522) రైలును ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గుంతకల్లులో ప్రారంభించారు. గుంతకల్లు టు మార్కాపురం రోడ్డు ప్యాసింజర్ రైలును కొత్తగా ప్రారంభించారు. అలాగే విశాఖపట్నం నుంచి వచ్చే తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలును గుంతకల్లు వరకు పొడిగించారు. తిరుమల ఎక్స్‌ప్రెస్ (18522) గుంతకల్లులో మధ్యాహ్నం 1.30కు బయలుదేరి తిరుపతికి రాత్రి 8.30కు చేరుకుంటుంది.. అక్కడి నుంచి బయల్దేరి మరుసటిరోజు ఉదయం 11.30కు విశాఖపట్నంలో వెళుతుంది. ఈ రైలు (18 521) తిరుగు ప్రయాణంలో విశాఖ పట్నంలో మధ్యాహ్నం 2.30కు బయలుదేరి తిరుపతికి మరుసటిరోజు తెల్లవారు జామున 4.10కి చేరుకుంటుంది.. చేరుకుంటుంది.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్ : రాష్ట్రంలో బక్రీద్‌పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు ఈ నెల 27న జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల సూచించారు.

## కేసులు పెట్టకుండా బీజేపీకి కాంగ్రెస్ సహకరిస్తున్నది : ఎంపీ వద్ది రాజు రవిచంద్ర



హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రూల్ చేస్తుందా? బీజేపీ రూల్ చేస్తుందా? అనేది అర్థం కావడం లేదు అని రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ విషయంలో కేసులు పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తున్నదని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్‌లోని నగల షాప్‌లో దొంగతనం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసినా పోలీసుల చర్యలు లేవన్నారు.

ఢిల్లీ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆరోపించారు. పోక్సో కేసు నమోదు అయితే ప్రతి సారి సిట్ వేస్తారా? క్యాంపు కార్యాలయాలపై దాడులు మంచి సంప్రదాయం కాదన్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పోరాటం చేస్తుంటే బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారు. సిట్ దర్యాప్తుకు సహకరిస్తారా లేదా అనేది బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది కుల సమస్య కాదు, అబ్బాయి, అమ్మాయి ఇద్దరూ బీసీలే. ఇది శాంతి భద్రతల సమస్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీనే బాధితురాలి కోసం నిజాయితీగా పోరాడుతున్నదని స్పష్టం చేశారు.

## పబ్బులు, క్లబ్బుల్లో గొడవలప్పుడే బుద్ధి చెప్పాల్సి ఉండే : సత్యవతి రాథోడ్



హైదరాబాద్ : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఫైర్ అయ్యారు. తన కొడుకు బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోద కావడంతో బండి సంజయ్ మతి తప్పి మాట్లాడుతున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి అయి ఉండి నా కుటుంబం జోలికి వచ్చిన వారి అంతు చూస్తా అంటున్నాడు. ఎవరి అంతు చూస్తావు బండి సంజయ్? అని ప్రశ్నించారు. గతంలో నీ కొడుకు పబ్బులు, క్లబ్బుల్లో గొడవలు చేసినప్పుడే బుద్ధి చెప్పి ఉంటే ఇప్పుడు ఒక అమ్మాయి జీవితం నాశనం అయ్యేది కాకపోయేదన్నారు. ఒక అమ్మాయికి అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర మహిళా మంత్రులు ఎందుకు స్పందిస్తలేరు? అని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం బండి భగీరథ్‌ని అరెస్ట్ చేసి తన చిత్త శుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

# బండి భగీరథ్‌ను తప్పించే అవసరం మాకు లేదు: మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్, మే 13: పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు.

మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ అక్ర మాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు.

# అల్లు అర్జున్‌నే వదల్లేదు బండి భగీరథ్‌ను ఎందుకు వదిలేస్తాం: కాంగ్రెస్ నేత



హైదరాబాద్, మే 13: తప్పు చేస్తే తన కుమారుడిని శిక్షించాలంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తాను అభినందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తన చిత్తశుద్ధిని నిరూపించుకునే అవకాశం బండి సంజయ్‌కు వచ్చిందన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో సామ రామ్మోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాలని బండి సంజయ్‌ను డిమాండ్ చేశారు. టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌నే వదలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బండి సంజయ్ కుమారుడిని ఎందుకు వదిలేస్తుందని ప్రతిపక్షాలను సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ విషయంలో బీజేపీ నేతలకు, బీఆర్ఎస్ నాయకులు సహకరిస్తున్నారని విమర్శించారు. తనకున్న అధికారంతో ఈ కేసును బండి సంజయ్ తారుమారు చేసే అవకాశముందని సందేహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేసి.. ఈ కేసు విచారణకు సహకరించాలని సామ డిమాండ్ చేశారు. బండి సంజయ్‌కి సొంత పార్టీలోనే వ్యతిరేక వర్గం ఎక్కువైందన్నారు. తప్పు చేసిన వారిని వదిలే సమస్యనే లేదన్నారు. తప్పు చేయనప్పుడు విచారణ ఎదుర్కొనేందుకు భయం ఎందుకు? అంటూ బండి సంజయ్‌ను సామ రామ్మోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

## పేపర్ లీకేజీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన బీజేపీ పాలిత రాష్ట్రాలు..



హైదరాబాద్ : నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకేజీ ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును బీజేపీ సర్కార్ అంధకారంలోకి నెట్టిందని విమర్శించారు. నీట్ క్వశ్చన్ పేపర్ లీక్ ఘటనకు నిరసనగా హైదరాబాద్‌లోని లోక్ భవన్ వద్ద బీఆర్ఎస్వీ నాయకులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందంర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పరీక్ష నిర్వహణలో 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఘోరంగా విఫలమైందని అన్నారు. పగలు రాత్రి కష్టపడి చదివిన విద్యార్థులకు మోదీ ప్రభుత్వం ఇచ్చే బహుమతి పేపర్ లీకేజీలా అని ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు ఇప్పుడు పేపర్ లీకేజీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని అన్నారు. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సులను తుంగలో తొక్కి, వేల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోవడానికే ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. నైతిక బాధ్యత వహిస్తూ చీఫ్ డైరెక్టర్ జనరల్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సిగ్గుచేటు అని గెల్లు శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. లీకు వీరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అకడమిక్ క్యాలెండర్ దెబ్బతినకుండా వెంటనే పకడ్బందీగా పరీక్షా తేదీలను ప్రకటించాలన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమ పేరుతో మోసం చేసిన ఎస్సై



హైదరాబాద్, మే13: మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమ పేరుతో ఓ ఎస్సై మోసం చేశాడు. ఈ ఘటన కూకట్?పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాక ఉన్నతాధికారులు సదరు ఎస్సైని సస్పెండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..

2018 బ్యాచ్‌కు చెందిన ఎస్సీ.సురేశ్ కుమార్ కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్నాడు. అతడికి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్‌తో పరిచయం ఏర్పడింది. తర్వాత ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడంతో సురేశ్‌కు యువతి మరింత దగ్గరైంది. కొన్నాళ్ల తర్వాత పెళ్లి విషయంపై యువతి ఒత్తిడి చేసింది. అయితే సురేశ్ ఏవేవో సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఇటీవల పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఎస్సై సురేశ్ తనను మోసం చేయడానికి యత్నిస్తున్నట్లు అనుమానం వచ్చి.. మహిళా కానిస్టేబుల్ గట్టిగా నిలదీసింది. దీంతో ఆమెపై ఎస్సై సురేశ్ ఎదురుతిరిగాడు. పెళ్లి చేసుకోవడం కుదరదని తేల్చి చెప్పాడు. దీంతో అతనిపై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో యువతి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సురేశ్‌ను విచారించడానికి ప్రయత్నించారు. అయితే సురేశ్ తన ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయడంతో బాధిత యువతి ఇచ్చిన ఆధారాలతో పోలీస్ ఉన్నతాధికారులు అతణ్ని సస్పెండ్ చేశారు.

# రేవంత్, బండి సంజయ్ చీకటి స్నేహం వల్లే ఫోక్సోకేసు బలహీనం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



వనపర్తి : తెలంగాణ సమాజాన్ని కుదిపేసిన ఫోక్సో కేసు రేవంత్ రెడ్డి బండి సంజయ్ చీకటి స్నేహం వల్లే బలహీనపడ్డదని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. బుధవారం వనపర్తిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ వార్తలుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మం పేరిట ప్రచారం నిర్వహిస్తూనే హిందూ అమ్మాయిల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నేరం చేసిన వ్యక్తి తండ్రికి పోలీసులు నోటీసులు ఇవ్వకుండా మేనమామకు ఇవ్వడంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. కరీంనగర్ ఎస్పీని బెదిరించిన సంజయ్ మీద సుమోటో కేసు పెట్టాలని కోరారు. బండి భగీరథ్‌ను కాపాడే ప్రయత్నం తండ్రి సంజయ్ చేశాడని ఆరోపించారు. బాలిక కుటుంబాన్ని బ్లాక్ మెయిల్ చేయడానికి వంశీ అనే వ్యక్తితో ఫిర్యాదు చేయించారని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు సంగప్ప బాలిక కుటుం బానికి, బండి. సంజయ్ కి సయోధ్య చేయ డానికి ప్రయత్నం చేశాడని ఆరోపించారు. బండి సాయి , బాధితురాలి ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టీ వారి గౌరవానికి భంగం కలిగించారని అన్నారు. కరీంనగర్‌లో బాధిత లపైనే కేసు నమోదు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి నామ మాత్రపు సిట్ దర్యాప్తుకు ఆదేశించారని ఆరిపించారు. రేపులు, మర్డర్లు చేసే వ్యక్తులకు నోటీసులు ఇవ్వడం ఏ చట్టం ప్రకారమని రేవంత్, డీజీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ ఇంటిని పోలీసులు ఎందుకు సోదాలు జరపడం లేదని నిలదీశారు. అసదుద్దీన్ ఓవైసీ మైనర్ బాలికపై అత్యాచారాన్ని ఖండించాలని కోరారు.

# పోలీసులకు బండి భగీరథ్ లేఖ.. మే 15న విచారణకు హాజరవుతా



హైదరాబాద్, మే 13 : పేట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఓ లేఖ పంపించారు. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని పేర్కొన్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ్ పంపించారు. ఈ కేసులో విచారణకు హాజరయ్యే సమయంలో కీలక ఆధారాలు, సాక్ష్యాలతో వస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిట్ అధికారుల దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని భగీరథ్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో అవసరమైన సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బండి భగీరథ్ పంపిన లేఖ ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మే 15వ తేదీన జరగనున్న విచారణలో ఆయన సమర్పించే ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉంది.

# షణ్ముగం సహా రెబల్ ఎమ్మెల్యేలకు షాకిచ్చిన ఈపీఎస్.. అనర్హత పిటిషన్?

**తమిళనాడు :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. ముఖ్యంగా అన్నాడీఎంకేలో చీలిక ఏర్పడి ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారు తోంది. ఈ క్రమంలో ఎడప్పాడి పళని సామికి వ్యతిరేకంగా షణ్ముగం నాయక త్వం లోని పలువురు ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి ంది. దీంతో వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఫిర్యాదు చేయను న్నట్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అన్నాడీ ఎంకేలో సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. అలాగే, పార్టీ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయించిది. ముఖ్య మంత్రి విజయ్‌కు బలపరీక్షలో అనుకూలంగా ఓటేసిన అన్నాడీఎ ంకే రెబల్స్‌పై మాజీ ముఖ్యవ ంంత్రి, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి చర్యలు చేపట్టారు. రెబల్స్‌కు నాయకత్వం వహిస్తోన్న సీవీ షణ్ముగం సహా ఇతర నాయకులను పార్టీ



పదవుల నుంచి తొలగించారు. అంతేకాదు, పార్టీ విప్‌ను ధిక్కరించి విజయ్‌కు ఓటేసిన 24 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరామని అన్నాడీఎంకే పేర్కొంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. తమిళనాడు అసెంబ్లీలో బుధవారం బలపరీక్ష నిర్వహించగా.. విజయ్‌కు 144 మంది మద్దతుగా నిలిచారు. వీరిలో 24 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు కావడం గమనార్హం.టీవీకే చెందిన 105 మంది ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఐదు, వామపక్షాలు నాలుగు, వీసీకే ఇద్దరు సహా కూటమికి 120 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బలపరీక్షలో 22 మంది వ్యతిరేకంగా ఓటేశారు. ఇక, 59 మంది ఎమ్మెల్యేలు ఉన్న డీఎంకే మాత్రం ఓటింగ్‌కు దూరంగా ఉంది."పార్టీ జారీ చేసిన విప్‌కు వ్యతిరేకంగా వారు (తిరుగుబాటుదారులు) ఓటు వేస్తే, వారికి ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తిస్తుంది" అని చెన్నైలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించిన అన్నాడీఎంకే సీనియర్ నాయకులు తెలిపారు. "రాజకీయ పార్టీ తరఫున ఒక ఫిర్యాదు దాఖలు చేయాల్సి ఉంటుంది..మేము ఇప్పుడు ఆ ఫిర్యాదును సమర్పించాం" అని అన్నాడీఎంకే నాయకులు తెలిపారు. సి.వి. షణ్ముగం, ఎస్.పి. వేలుమణి, సి. విజయభాస్కర్, ఇతరులను పార్టీ పదవుల నుంచి తొలగించాలని తాము దరఖాస్తు చేసుకున్నామని వారు నొక్కి చెప్పారు.

# అత్యాచార ఆరోపణల కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మే 13:** అత్యాచార ఆరోపణల కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నేరాన్ని, నైతికతను వేర్వేరుగా చూడాలని స్పష్టం చేసింది. పరస్పర అంగీకార సంబంధం అత్యాచారం కాదని పేర్కొంది. పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేశారంటూ ఓ వ్యక్తిపై.. మహిళ ఫిర్యాదు చేశారు. చాలా కాలంగా వీరిద్దరూ పరస్పరాంగీకారంతో సహజీవనంలో ఉన్నారు. అయితే పెళ్లి చేసుకోలేదన్న కార ణంతో ఇది అత్యాచారం కిందకు వస్తుందంటూ ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు.. ఈ కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ పలు వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధమైన నైతికత, సామాజిక నైతికతకు మధ్య తేడా ఉందని న్యాయస్థానం పేర్కొంది. సమాజం దృష్టిలో తప్పు అయినంత మాత్రాన.. అది నేరం కానక్కర్లేదని అభిప్రాయపడింది. నేర




విచారణలో కేవలం నైతిక విలువల ఆధారంగా శిక్షలు విధిం చలేమని వెల్లడించింది. యువతీ యువకుల మధ్య సంబంధాలపై న్యాయస్థానం కీలక మార్గదర్శకాలు జారీచేసింది. వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాలని.. చట్టం పరిధిలోనే విచారణ ఉంటుందని జస్టిస్ అనూప్‌కుమార్ తెలిపారు. దీంతో పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేశారన్న కేసులో లభించింది.

# ములాయం చిన్న కొడుకు ఒంటిపై గాయాలు, బ్లడ్ క్లాట్లు.. పోస్ట్ మార్టం నివేదికలో సంచలన విషయాలు

**న్యూఢిల్లీ, మే13:** యూపీ మాజీ సీఎం, ఎస్పీ వ్యవస్థాపకుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ బుధవారం మర ణించిన సంగతి తెలిసిందే. ఆయన వయసు 38 ఏళ్లు కాగా.. ఇంత చిన్న వయసులోనే హఠాన్మరణం ఎస్పీ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అయితే, ఈ మరణానికి కార ణాలు ఏంటి? అనేది తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో పోస్ట్ మార్టం నివేదికలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, యూపీ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ (38) మరణంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భార్యతో విబేధాల కార ణంగా ప్రతీక్ మరణం యూపీ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో పోస్ట్‌మ ార్టం నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఊపిరితి త్తులలోని రక్తనాళాల్లో పెద్దఎత్తున క్లాట్‌లు ఏర్పడి గుండె, శ్వాసకోశ వ్యవస్థ కుప్ప కూలడం వల్లే మృతి చెందినట్లు పోస్టుమార్టం నివే దిక వెల్లడించింది. పోస్ట్‌మార్టమ్ నివేదిక ప్రకారం.. "భారీ పల్మనరీ



థ్రోంబోఎంబోలిజం కారణంగా కార్డియె ారెస్పిరేటరీ దెబ్బతింది" రక్తం గడ్డకట్టడం వల్ల ఊపిరితిత్తులకు రక్త ప్రసరణ నిలిచిపోయి.. దీనివల్ల గుండె విఫలమైందని వైద్యులు చెప్పారు.తదుపరి పరీక్షల కోసం గుండె, ఊపి రితిత్తుల నుంచి గడ్డకట్టిన పదార్థాన్ని సేకరించి భద్రపరిచారని నివేదిక పేర్కొంది. విష ప్రయోగం జరిగిందా? అనేది నిర్ధారించడానికి ఫోరెన్సిక్ పరీక్షలకు పంపినట్టు వైద్యులు తెలిపారు. అయితే, గడ్డకట్టడానికి ఖచ్చితమైన కారణం ఏంటి? మరణానికి ఇంకేమైనా బాహ్య కారకాలు దోహదపడ్డాయా? అనేది తెలియాల్సి ఉంది. పోస్ట్‌మార్టం నివేదిక ప్రకారం.. అయితే ప్రతీక్ యాదవ్ శరీరంపై కనిపించే గాయాలు మరణానికి ముందు సంభవించాయి. కానీ, ఫోరెన్సిక్, ఇతర నివేదికలు వచ్చే వరకు ఆ గాయాల స్వభావానికి సంబంధించి ఎటువంటి నిర్ణయానికి రాలేమని వైద్యులు పేర్కొన్నార ు.ప్రతీక్ యాదవ్‌ను బుధవారం తెల్లవారు జామున 6.15 గంటల సమయంలో లక్నోలోని సివిల్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలి ంచారు. కానీ, అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆసుపత్రికి తీసుకొ చ్చిన సమయంలో ప్రతీక్ భార్య, బీజేపీ నేత అపర్ణ యాదవ్ అక్కడ లేకపోవడం అనేక అనుమానాలకు తావిచ్చింది. ములాయం కుటుంబంతో అపర్ణకు విబేధాలు కొనసాగు తున్న విషయం తెలిసిందే. యూపీ ఎన్నికల సమయంలో ములాయం కుటుంబంలో విబేధాలు తలెత్తాయి. దీంతో అపర్ణ బీజేపీలో చేరారు.ప్రతీక్, అపర్ణ యాదవ్‌ల వైవాహిక జీవితం అనేక ఒడిదొడుకులతో సాగింది. 2011లో వివాహం చేసుకున్న ఈ జంట మన స్పర్థలు కారణంగా వేర్వేరుగా ఉన్నారు. ఈ ఏడాది జనవరిలో తన భార్య అపర్ణ యాదవ్ గు రించి ప్రతీక్ సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సంచలనంగా మారాయి.

# నీట్ పేపర్ లీక్ కేసు.. మహిళను అదుపులోకి తీసుకున్న సీబీఐ..





**మహారాష్ట్ర:** నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు దూకుడు పెంచారు. పేపర్ లీక్ ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు వరుసగా పలువురిని అదుపులోకి తీసుకుంటున్నారు. ఈరోజు (బుధవారం) ఉదయం రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, దినేశ్‌ను అదుపులోకి తీసుకోగా.. తాజాగా పుణెకు చెందిన ఓ మహిళను విచారణ నిమిత్తం తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ఈ కేసుతో సదరు మహిళకు సంబంధం ఉందని అనుమానించిన పుణె పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని సీబీఐకి అప్పగించారు. నిందితురాలిని బిబ్వేవాడి ప్రాంతంలో అరెస్టు చేసినట్లు పుణె పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ తెలిపారు. తాము విచారించిన అనంతరం సీబీఐ అధికారులకు అప్పగించామని చెప్పారు. అయితే, ఈ కేసులో ఆమె కచ్చితమైన పాత్రను వివరించేందుకు కమిషనర్ నిరాకరించారు. కాగా, అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 3వ తేదీన పరీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో విద్యార్థులు నీట్ పరీక్ష రాశారు. ఈ పరీక్ష రాసేందుకు 23 లక్షల మంది నమోదు చేసుకోగా, 96.92 శాతం మంది హాజరయ్యారు. పరీక్ష రద్దు కావడంతో 23 లక్షల మంది విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పేపర్ లీక్ ఘటనపై పలు విద్యార్థి సంఘాలు మండిప డుతూ ఆందోళనకు దిగుతున్నాయి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో సీబీఐ దూకుడు.. ఐదుగురి అరెస్ట్

**ఢిల్లీ, మే13 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికా రులు కృషి చేస్తున్నారు.దేశవ్యాప్తంగా సీబీఐ సోదాలు..నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యా ర్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిం చింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యు మెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబం ధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమా చారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక



ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నా పత్రం అందించినట్లు అనుమా నిస్తున్నారు.ఇప్పటి వరకు ఐదుగురి అరెస్టు. .సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకల ాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమా నిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తు న్నారు.రాజస్థాన్‌లో కీలక వ్యక్తుల అదుపులోకి..రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గఢ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు ఈరోజు (బుధవారం) ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరిం చినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలు స్తోంది.మహారాష్ట్రలో మహిళలు..రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషిం చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్‌లను అధిక ారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు.

# నీట్ ప్రశ్నాపత్రం లీక్.. స్పందించిన అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే13:** నీట్ యూజీ ప్రశ్నాపత్రం మరోసారి లీక్ కావడంపై ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఈ ప్రశ్నాపత్రం లీక్ కావడంపై బుధవారం న్యూఢిల్లీలో ఆయన స్పందించారు. 2014లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి నేటి వరకు 93 సార్లు ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయన్నారు. వీటిలో అత్యధిక సార్లు బీజేపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని ఆయన వివరించారు.అత్యధిక పేపర్ లీక్ ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్‌లలోనే జరిగాయన్నారు. తాజాగా నీట్ పేపర్ లీక్‌కు రాజస్థాన్ కేంద్ర బిందువుగా ఉందని తమకు నివేదికలు అందుతున్నాయని చెప్పారు. ఈ పేపర్ లీకు కారణంగా దాదాపు ఆరు కోట్ల మంది యువత నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఒక అనుమానాన్ని




రేకెత్తిస్తోందన్నారు.

ఈ పేపర్ లీక్‌లో ఆ పార్టీ నాయకుల ప్రమేయం ఉందా? అంటూ అరవింద్ కేజ్రీవాల్ సందేహం వ్యక్తం చేశారు. ఒకవేళ అదే నిజమైతే, కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఏం చేయగలదు? అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. నేపాల్, బంగ్లాదేశ్‌లలోని జెన్ - జెడ్ రహదార్లపైకి వచ్చి.. వారి ప్రభుత్వాలను మార్చగలిగినప్పుడు, మన జెన్ - జెడ్ పేపర్ లీక్ ఘటనలలో ప్రమేయం ఉన్న మంత్రులను జైలుకు పంపలేరా? అని అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు.

# ఎయిర్ ఇండియా సంస్థ కీలక నిర్ణయం.. ఆ మార్గాల్లో విమానాల రద్దు..

**ఢిల్లీ:** ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇంధన ధరల పెరుగుదల, గగనతల ఆంక్షల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు మొత్తం ఆరు ప్రధాన అంతర్జాతీయ మార్గాల్లో విమానాలను నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటన జారీ చేసింది. ఢిల్లీ-చికాగో, ముంబై-న్యూయార్క్, ఢిల్లీ-షాంఘై, చెన్నై-సింగపూర్, ముంబై-ఢాకా, ఢిల్లీ-మాలే రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం జూన్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో అమలులో ఉంటుందని తెలిపింది.నష్టాల దృష్ట్యా ఇప్పటికే కొన్ని మార్గాల్లో సర్వీసులను ఎయిర్ ఇండియా తగ్గించింది. ఆ నిర్ణయాన్ని మరికొన్ని రూట్లకు విస్తరిస్తూ తాజాగా ప్రకటన జారీ చేసింది. దీని ప్రకారం ఎయిర్ ఇండియా




సంస్థ ప్రతి నెలా 1,200కు పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులను నడపనుంది. వీటిలో ఉత్తర అమెరికాకు వారానికి 33, ఐరోపాకు 47, యూకేకు 57, ఆస్ట్రేలియాకు 8, ఫార్ ఈస్ట్, ఆగ్నేయాసియా, సార్క్ ప్రాంతాలకు 158 విమానాల చొప్పున నడవనున్నాయి. అలాగే మారిషస్‌కు వారానికి ఏడు విమాన సర్వీసులు ఉన్నట్లు పేర్కొంది. కాగా, నష్టాల దృష్ట్యానే ఎయిర్ ఇండియా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# కర్ణాటక సంచలన నిర్ణయం.. విద్యాసంస్థల్లో హిజాబ్ ధరించేందుకు అనుమతి

**కర్ణాటక:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హిజాబ్ సహా మతప రమైన దండలు వంటి వాటిని విద్యాసంస్థల్లో అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. వీటిని నిషేధిస్తూ బీజేపీ ప్రభుత్వం 2022లో తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. స్కూళ్లు, కాలేజీలు వంటి విద్యాసంస్థల్లో డ్రెస్ కోడ్ అమలుపై నూతన విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.దీని ద్వారా విద్యాసంస్థల్లో ఇటు క్రమశిక్షణ, అటు రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కును సమతుల్యం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. తాజా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫాం ధరించాల్సిందే. దీంతోపాటు పరిమి తంగా మతపరమైన, సాంప్రదాయబద ్ధమైన డ్రెస్సులు, మాలలు వంటి వాటిని ధరిం



చేందుకు అనుమతించింది. దీని ప్రకారం.. విద్యార్థులు టర్బన్స్, తలపాగాలు, హిజాబ్, రుద్రాక్షలు, శివధార మాలలు వంటివి ధరించ వచ్చు. అలాగే, యూనిఫాం కూడా ఉండా ల్సిందే. అలాగే, వీటిని ధరించారనే కారణంతో విద్యాసంస్థల్లోకి, తరగతి గదిలోకి ఎవరికీ అనుమతి నిరాకరించకూడదు.అలాగే, వీటిని యూనిఫాంలకు బదులుగా కూడా భావించ కూడదు. అలాగే, ఇవేవీ క్రమశిక్షణ, గుర్తింపు, భద్రత విషయంలో రాజీపడేలా ఉండకూడదు. ఇదే సమయంలో విద్యార్థులు ఇలాంటి మతప రమైన వాటిని ధరించేలా బలవంతం చేయ కూడదు. 1983, కర్ణాటక విద్యా చట్టం ప్రకారం.. విద్యాసంస్థల్లో క్రమశిక్షణ తగ్గకూ డదు. ఇక.. 2022లో విద్యాసంస్థల్లో హిజాబ్ వంటి మతపరమైన వాటిని నిషేధిస్తూ అప్పటి బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో చెలరేగింది.

# హర్భజన్ సింగ్ సెక్యూర్టీలో 23 మంది సిబ్బంది.. ఆ సంఖ్యపై పంజాబ్ హైకోర్టు అనుమానాలు

**చండీఘడ్:** భారత మాజీ క్రికెటర్, రాజ్యసభ ఎంపీ హర్భజన్ సింగ్ వద్ద 23 మంది పంజాబ్ పోలీసులు సెక్యూర్టీ సిబ్బందిలో ఉన్నారు. దీనిపై పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. అంత మంది సిబ్బందిని ఎలా నియమించారని కోర్టు నిలదీసింది. జస్టిస్ జగ్మోహన్ భన్సల్ ఈ కేసులో స్పందించారు. అధికారిక రికార్డుల ప్రకారం కేవలం 8 మంది సిబ్బందికి మాత్రమే అనుమతి ఉందని, కానీ అదనంగా అనధికార రీతిలో మరో 15 మంది పోలీసుల్ని ఎలా కేటాయించారని జస్టిస్ భన్సల్ ప్రశ్నించారు. జిల్లా వారీగా సిబ్బందిపై లెక్కింపు చేయాలని జస్టిస్ భన్సల్ ఆదేశించిన నేపథ్యంలో ఈ విషయం బయటకు వచ్చింది.
సెక్యూర్టీ పరిధిలో ఎంత మంది ఉన్నారు, అధికారికంగా లేదా అనధికారికంగా ఎంత మంది సిబ్బంది విధుల్లో ఉన్నారో తెలుసుకోవాలని జస్టిస్ భన్సల్ ఆదేశించారు. సెక్యూర్టీ ఏడీజీపీ, మోహాా జిల్లా ఎస్ఎస్పీకి జస్టిస్ భన్సల్ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ముందు వేర్వేరుగా అఫిడవిట్లు సమర్పించాలన్నారు. అలాగే పిటీషనర్లకు కానీ, వారి కుటుంబీకులకు కానీ ఎటువంటి హాని జరగవద్దు అని జస్టిస్ భన్సల్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఎంపీల సెక్యూర్టీ ఏర్పాట్లపై పరిశీలిన చేస్తున్న నేపథ్యంలో.. వీఐపీ సెక్యూర్టీ కల్చర్ గురించి కూడా ఆయన ఆరా తీశారు.అయితే ఎంపీ హర్భజన్ అంశంలో రెండు ఆదేశాలు ఉన్నట్లు గుర్తించారు. ఓ ఆదేశం ప్రకారం అధికారికంగా 8 మంది సెక్యూర్టీని కేటాయించారు. ఇక ప్రజాధనం నుంచే అదనంగా 15 మంది పోలీసు



సిబ్బందిని అనధికారికంగా విధులకు పంపినట్లు కోర్టు గుర్తించింది. ఈ కేసును మళ్లీ మే 20వ తేదీన విచారించనున్నారు. హర్భజన్ సెక్యూర్టీ అంశంలో అనుమానాలు రావడంతో.. మోహా జిల్లా మొత్తంలో ఎంత మంది పోలీసులు సెక్యూర్టీ విధుల్లో ఉన్నారో తెలుసు కోవాలని జస్టిస్ భన్సల్ ఆదేశించారు.తన సెక్యూర్టీని అకస్మాత్తుగా పేర్కొన్నారు.

# కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్‌కు 12 లక్షల ఫైన్




**అహ్మదాబాద్ :** ఐపీఎల్‌లో మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు 82 రన్స్ తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది.అయితే ఆ మ్యాచ్‌లో హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ జరిమానా పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా అతనికి ఫైన్ విధించారు. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ అతనికి 12 లక్షల జరిమానా విధించింది. వాస్తవానికి ఈ మ్యాచ్ కేవలం 34.5 ఓవర్లలోనే ముగిసింది. అయినా కానీ కమ్మిన్స్‌కు జరిమాన విధించాల్సి వచ్చింది. ఫస్ట్ బౌలింగ్ చేసిన హైదరాబాద్.. చాలా నెమ్మదిగా బౌలింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ జట్టుకు ఇదే తొలి ఉల్లంఘనగా ఐపీఎల్ పేర్కొన్నది. ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం కమ్మిన్స్ ఫైన్ వేస్తున్నట్లు ఐపీఎల్ తన రిలీజ్‌లో చెప్పింది.

# సిరాజ్ ఫస్ట్ ఓవరే మెయిడిన్ వికెట్.. మియా భాయ్ బౌలింగ్‌కి మైండ్ బ్లాంక్!

సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై మొహమ్మద్ సిరాజ్ నిప్పులు చెలరేగే బంతులు వేసి అందర్నీ స్టన్ అయ్యేలా చేశాడు. ట్రావిస్ హెడ్ స్ట్రయికింగ్ రావడంతో తొలి బంతి నుంచే వికెట్ టార్గెట్‌గా బౌలింగ్ చేశాడు. తొలి మూడు బంతులు డాట్ కాగా, నాలుగో బంతికి హెడ్ అవుటయ్యాడు. చివరి రెండు బంతుల్లో కూడా ఏం పరుగులు రాకపోవడంతో తొలి ఓవర్‌లోనే సిరాజ్ మెయిడిన్ వికెట్ తీసుకున్నాడు. ఓవరాల్‌గా మూడు ఓవర్లు వేసిన మియా భాయ్ 11 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు.
టీమిండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ ఐపీఎల్ 2026లో అదరిపోయే కమ్ బ్యాక్ ఇచ్చాడు. డెత్ ఓవర్లలో పరుగులు ఇస్తాడు, పెద్దగా డాట్ బాల్స్ వేయలేడనే కారణాలతో ప్రధాన టోర్నీలకు సిరాజ్‌ను బీసీసీఐ పక్కనబెట్టింది. ఆ కోపంతోనే సిరాజ్ తానేంటో నిరూపించాలని ఐపీఎల్ 2026కు ముందు చాలా ప్రాక్టీస్ చేశాడు. తన డెడికేషన్ ఏంటో ఈ ఐపీఎల్‌లో నిరూపించి సెలెక్టర్లకు సవాల్ విసురుతున్నాడు.అహ్మదాబాద్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో మియా భాయ్ మొహమ్మద్ సిరాజ్ బౌలింగ్




చేసి అందరికీ మైండ్ బ్లాంక్ అయింది. మూడు ఓవర్లు బౌలింగ్ చేస్తే అందులో దాదాపు రెండు ఓవర్లు మెయిడిన్ చేశాడు. ఒక ఓవర్ పూర్తిగా మెయిడిన్ వికెట్ కాగా.. మరో ఓవర్ ఆఖరి బంతికి సింగిల్ దక్కింది. ఇక మూడు ఓవర్లలో కలిపి కేవలం 11 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు.
గుజరాత్ టైటాన్స్‌ను తక్కువ పరుగులకే కట్టడి చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఈజీగా మ్యాచ్ గెలిచేసి ప్లే ఆఫ్స్ బెర్త్‌కి అతి దగ్గరగా వెళ్లాలి అనుకుంది. కానీ.. తొలి ఓవర్‌లోనే మొహమ్మద్ సిరాజ్ సన్‌రైజర్స్‌కి షాక్ ఇచ్చాడు. మొదటి బంతి నుంచే ట్రావిస్ హెడ్‌ను పెవిలియన్‌కు పంపాలని ప్రయత్నించిన సిరాజ్.. ఆ దిశగానే బౌలింగ్ చేశాడు.సిరాజ్ బౌలింగ్‌కు ట్రావిస్ హెడ్ సైతం స్టన్ అయ్యాడు.

# ఆర్సీబీకి అగ్ని పరీక్ష.. కేకేఆర్‌కు చావో రేవో మ్యాచ్, రాయ్‌పూర్‌లో రణరంగం పక్కా!

ఐపీఎల్‌లో ఈ రోజు హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ప్లే ఆఫ్స్ బెర్త్ కోసం ఒక జట్టు చూస్తుంటే.. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలని మరో జట్టు ప్రయత్నిస్తోంది. దాంతో ఈ మ్యాచ్ రసవత్తరంగా సాగే అవకాశం ఉంది. రాయ్‌పూర్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - కోల్‌కతా నైట్ రైడర్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుండగా.. స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు.ఐపీఎల్ 2026లో ఇవాళ హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ప్లే ఆఫ్స్ బెర్త్ కన్ఫార్మ్ చేసుకోవడానికి ఆర్సీబీ చూస్తుంటే.. ప్లే ఆఫ్స్ రేసులో కొనసాగడానికి కేకేఆర్ ప్రయత్నిస్తోంది. తొలి ఆరు మ్యాచ్‌లలో ఒక్క విజయం కూడా సాధించని కోల్‌కతా.. వరుసగా నాలుగు మ్యాచ్‌లలో గెలిచి ప్రత్యర్థి జట్టుకు చెమటలు పట్టిస్తుంటే.. ఎలాంటి సిచ్యుయేషన్ నుంచి అయినా కమ్ బ్యాక్ ఇస్తూ




ఆర్సీబీ అందరికీ హడల్ పుట్టిస్తోంది. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ రసవత్తరంగా సాగడం ఖాయంలా కనిపిస్తోంది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సెకండ్ హోం రాయ్‌పూర్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెం గళూరు - కోల్‌కతా నైట్ రైడర్స్ తలపడే ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు.
ఐపీఎల్ చరిత్రలో ఆర్సీబీ - కేకేఆర్ మధ్య మొత్తం 35 మ్యాచ్‌లు జరిగాయి. అందులో కోల్‌కతా అత్యధికంగా 20 మ్యాచ్‌లలో విజయం సాధించగా, ఆర్సీబీ 15 మ్యాచ్‌లలో గెలిచింది. 2023 నుంచి ఇరు జట్ల మధ్య జరిగిన ఐదు మ్యాచ్‌లలోనూ కేకేఆర్‌దే పైచేయి. నాలుగు మ్యాచ్‌లలో కేకేఆర్ విజయం సాధించగా, ఆర్సీబీ కేవలం ఒక్క మ్యాచ్‌లోనే గెలిచింది.ప్రస్తుతం ఐపీఎల్ 2026 పాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 14 పాయింట్లతో రెండో స్థానంలో కొనసా గుతుండగా.. కోల్‌కతా నైట్ రైడర్స్ 9 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది. ఆర్సీబీ తన మిగతా మూడు మ్యాచ్‌లలో ఒకటి కచ్చితంగా గెలవాల్సి ఉండగా.. కేకేఆర్ తన నాలుగు మ్యాచ్‌లలో నాలుగు గెలిస్తేనే ప్లే ఆఫ్స్‌కు చేరుకోనుంది. దాంతో ఈ మ్యాచ్ ఇరు జట్లకు చాలా కీలకంగా మారింది.ఆర్సీబీ జట్టు అంచనా విరాట్ కోహ్లి, జేకబ్ బెతెల్, దేవదత్ పడిక్కల్, రజత్ పటిదార్ (కెప్టెన్), వెంకటేశ్ అయ్యర్ / రొమారియో షెఫర్డ్, జితేశ్ శర్మ, టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, రసిక్ సలామ్ దార్ / జాకబ్ డఫ్ఫీ.

# మ్యాచ్‌లో గేమ్ ఛేంజర్ కగిసో రబడా.. ఫటాఫట్ వికెట్లు తీసేశాడు

సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజారత్ టైటాన్స్ బౌలర్లు మెరుపుల్లాంటి బంతులతో విరుచుకుపడ్డారు. ఆరెంజ్ ఆర్మీని కోలుకోనీకుండా వికెట్ల మీద వికెట్లు తీసి భారీ విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో మెయిడిన్ వికెట్‌తో సిరాజ్ మంచి ఆరంభం ఇవ్వగా.. కగిసో రబడా మూడు కీలక వికెట్లు తీసుకున్నాడు. జేసన్ హోల్డర్ మూడు వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లతో సత్తా చాటారు. ముగ్గురు లెఫ్ట్ హ్యాండర్లను అవుట్ చేసిన రబడాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.
ఐపీఎల్ 2026లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను 168/5 పరుగులకే సన్‌రైజర్స్ హైదరాబాద్ కట్టడి చేసింది. ఈజీ టార్గెట్‌ను ఆరెంజ్ ఆర్మీ ఊదేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ, గుజరాత్ బౌలర్లు మ్యాచ్‌కి కాసేపట్లోనే తమవైపునకు తిప్పుకున్నారు. కిందపడిన సన్‌రైజర్స్‌ను కనీసం కోలుకోనీకుండానే మ్యాచ్‌ని ముగించేసింది. సిరాజ్ మంచి ఆరంభం ఇవ్వగా రబడా, హోల్డర్ సన్‌రైజర్స్ పతనాన్ని శాసించారు.మొహమ్మద్ సిరాజ్ తొలి ఓవర్‌లోనే వికెట్ తీయడంతో పాటు మెయిడిన్ కూడా చేసి అద్భుత ఆరంభం ఇచ్చాడు. అయితే, రెండో ఓవర్ మొదటి బంతినే అభిషేక్ శర్మ సిక్సర్‌గా మలిచాడు. దాంతో ఆరెంజ్ ఆర్మీ మళ్లీ గాడిలో పడిందని అందరూ అనుకున్నారు. ఆ ఆనందం కాసేపు కూడా లేకుండా చేశాడు కగిసో రబడా . వరుసగా రెండు బంతులు డాట్ చేసిన రబడా.. నాలుగో బంతిని తెలివిగా వేయడంతో అది




అభిషేక్ శర్మ బ్యాట్ తగిలి వికెట్లను తాకింది. దాంతో రెండో ఓవర్‌లో మరో బ్రేక్ త్రూ లభించింది.మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు లభించడంతో కెప్టెన్ గిల్ పేసర్లతోనే పవర్ ప్లే పూర్తి చేయించాడు. నాలుగో ఓవర్ వేసిన రబడా తొలి బంతికే ఇషాన్ కిషన్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్‌కు పంపాడు. దాంతో రబడాకి వికెట్లు దక్కుతుండటంతో గిల్ స్పెల్ కంటిన్యూ చేయించాడు. పవర్ ప్లే ఆఖరి ఓవర్ ఆరో ఓవర్‌ను కూడా రబడాతోనే బౌలింగ్ చేయించడంతో సమరన్ రవిచంద్రన్ కూడా దొరికిపోయాడు. 8వ ఓవర్ కూడా రబడా వేసినప్పటికీ వికెట్ తీయలేకపోయాడు.ఈ మ్యాచ్‌లో మొత్తం నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన రబడా 28 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. అందులో అభిషేక్, ఇషాన్‌తో పాటు సమరన్ కూడా ఉన్నాడు. మొత్తం ముగ్గురు లెఫ్ట్ హ్యాండర్లను అవుట్ చేసి గేమ్ ఛేంజర్‌గా మారాడు. దాంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా దక్కింది. రబడాతో పాటు జేసన్ హోల్డర్ కూడా మూడు వికెట్లు తీసుకున్నాడు.

# పాయింట్స్ టేబుల్.. సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరుకోవడం కత్తి మీద సామే!

ఐపీఎల్ 2026లో అహ్మదాబాద్ వేదికగా జరిగిన గుజరాత్ టైటాన్స్ - సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టికలో మార్పులు వచ్చాయి. గుజరాత్ టైటాన్స్ మొదటి స్థానంలో అడుగుపెట్టగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో స్థానానికి వచ్చింది. ఇక మూడో స్థానానికి పడిపోయిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ అవకాశాలను కూడా చాలా క్లిష్టతరం చేసుకుంది. పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి.గుజరాత్ టైటాన్స్ - సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ అనంతరం ఐపీఎల్ 2026 పాయింట్స్ టేబుల్‌లో చాలా మార్పులు వచ్చాయి. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు సన్నగిల్లాయి. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఈజీ టార్గెట్ ఛేదించడంలో చేతులెత్తేసిన ఆరెంజ్ ఆర్మీ కేవలం 86 పరుగులకే ఆలౌట్ అయింది. దాంతో ఒక్కసారిగా పాయింట్ల పట్టికలో కింది స్థానానికి దిగజారింది. ఇక మూడో స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ మొదటి స్థానానికి ఎగబాకి ప్లే ఆఫ్స్ బెర్త్ దాదాపు ఖాయం చేసుకుంది.అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గుజరాత్ టైటాన్స్ ఏకంగా 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దాంతో మూడో



స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ 16 పాయింట్లతో మొదటి స్థానానికి వచ్చింది. ఈ సీజన్‌లో తొలిసారిగా 16 పాయింట్లు అందుకున్న ఏకైక జట్టుగా గుజరాత్ టైటాన్స్ నిలిచింది. ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే ఏ జట్టుకు అయినా 16 పాయింట్లు చాలా ముఖ్యం.ఇక ముంబై ఇండియన్స్‌పై గెలిచి టేబుల్ టాపర్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వైభవం రెండ్రోజులు కూడా కొనసాగలేదు. గుజరాత్ టాప్‌లోకి వెళ్లడంతో 14 పాయింట్లతో రెండో స్థానంలోకి వచ్చింది. గుజరాత్‌పై చిత్తు చిత్తుగా ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 14 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసా గుతోంది .సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరుకోవడం కత్తి మీద సామే అన్నట్టుగా మారింది. ఆరెంజ్ ఆర్మీ తన తర్వాతి రెండు మ్యాచ్‌లను ఆడనుంది.

## మ్యాచ్‌లో గేమ్ ఛేంజర్ కగిసో రబడా.. ఫటాఫట్ వికెట్లు తీసేశాడు

సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజారత్ టైటాన్స్ బౌలర్లు మెరుపుల్లాంటి బంతులతో విరుచుకుపడ్డారు. ఆరెంజ్ ఆర్మీని కోలుకోనీకుండా వికెట్ల మీద వికెట్లు తీసి భారీ విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో మెయిడిన్ వికెట్‌తో సిరాజ్ మంచి ఆరంభం ఇవ్వగా.. కగిసో రబడా మూడు కీలక వికెట్లు తీసుకున్నాడు. జేసన్ హోల్డర్ మూడు వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లతో సత్తా చాటారు. ముగ్గురు లెఫ్ట్ హ్యాండర్లను అవుట్ చేసిన రబడాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.
ఐపీఎల్ 2026లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను 168/5 పరుగులకే సన్‌రైజర్స్ హైదరాబాద్ కట్టడి చేసింది. ఈజీ టార్గెట్‌ను ఆరెంజ్ ఆర్మీ ఊదేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ, గుజరాత్ బౌలర్లు మ్యాచ్‌కి కాసేపట్లోనే తమ వైపునకు తిప్పుకున్నారు. కిందపడిన సన్‌రైజర్స్‌ను కనీసం కోలుకోనీకుండానే మ్యాచ్‌ని ముగించేసింది. సిరాజ్ మంచి ఆరంభం




ఇవ్వగా రబడా, హోల్డర్ సన్‌రైజర్స్ పతనాన్ని శాసించారు.మొహమ్మద్ సిరాజ్ తొలి ఓవర్‌లోనే వికెట్ తీయడంతో పాటు మెయిడిన్ కూడా చేసి అద్భుత ఆరంభం ఇచ్చాడు. అయితే, రెండో ఓవర్ మొదటి బంతినే అభిషేక్ శర్మ సిక్సర్‌గా మలిచాడు. దాంతో ఆరెంజ్ ఆర్మీ మళ్లీ గాడిలో పడిందని అందరూ అనుకున్నారు. ఆ ఆనందం కాసేపు కూడా లేకుండా చేశాడు కగిసో రబడా . వరుసగా రెండు బంతులు డాట్ చేసిన రబడా.. నాలుగో బంతిని తెలివిగా వేయడంతో అది అభిషేక్ శర్మ బ్యాట్ తగిలి వికెట్లను తాకింది.

# ట్రావిస్ హెడ్ అలా అవుటయ్యాడేంటీ.. లెగ్ సైడ్ ఆడితే ఆఫ్ సైడ్ బౌండరీ దగ్గర క్యాచ్ లేచిందిగా!

గుజరాత్ టైటాన్స్ - సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అవుటైన తీరు అందర్నీ అవాక్కయ్యేలా చేసింది. మొదటి మూడు బంతులు డాట్ బాల్స్ కాగా.. నాలుగో బంతిని షాట్ ఆడే ప్రయత్నం చేశాడు. లెగ్ సైడ్ ఆడిన ఆ షాట్ ఆఫ్ సైడ్ వెళ్లింది. అది కూడా బౌండరీ లైన్ దగ్గర క్యాచ్ లేవడంతో అందరూ షాక్ అయ్యారు. హెడ్ త్వరగా అవుటవ్వడంతో సన్‌రైజర్స్ పతనం మొదలై, ఓటమిపాలయింది.గుజరాత్ టైటాన్స్ మీద ట్రావిస్ హెడ్ అవుటైన తీరు అందర్నీ ఆశ్చర్యపరిచింది. అసలు షాట్ ఒకవైపు ఆడితే అది ఇంకో వైపు గాల్లో లేవడం ఎవ్వరికీ అర్థం కాలేదు. ట్రావిస్ హెడ్‌తో పాటు నాన్ స్ట్రయిక్‌లో ఉన్న అభిషేక్ శర్మ కూడా అవాక్కయ్యాడు. వరుసగా మూడు బంతులు డాట్ కాగా.. నాలుగో బంతికి షాట్ ఆడే ప్రయత్నంలో జరిగిన ఈ మిస్టేక్ మొత్తం మ్యాచ్ ఫలితాన్ని మార్చేసింది.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బలమంతా బ్యాటర్లే. అది కూడా ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్. ఈ ఇద్దరూ కాసేపు క్రీజులో ఉంటే మ్యాచ్ ఫలితమే మారిపోతుంది. పవర్ ప్లే వరకూ ఈ ఇద్దరూ అవుట్ కాకుండా ఉంటే స్కోర్ బోర్డు 90 పరుగులు రీచ్ అవడం చాలా ఈజీ. కానీ.. ఈ ఇద్దరూ పవర్ ప్లేలోనే అవుటైతే మ్యాచ్ దాదాపూ ఓడిపోయినట్టే లెక్క.
అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఇదే జరిగింది. మొహమ్మద్ సిరాజ్ వేసిన తొలి ఓవర్‌లో ట్రావిస్ హెడ్ అష్టకష్టాలు పడ్డాడు. మొదటి బంతి నుంచే వికెట్ తీసుకోవాలన్న లక్ష్యంగా సిరాజ్ బౌలింగ్ చేశాడు. మొదటి రెండు




బంతులను అవుట్ సైడ్ ఆఫ్ స్టంప్ వేయగా.. మూడో బంతిని వికెట్లకు వేశాడు. నాలుగో బంతిని ప్యాడ్స్ టార్గెట్‌గా వేయగా.. ట్రావిస్ హెడ్ దాన్ని షాట్ ఆడే ప్రయత్నం చేశాడు.హెడ్ లెగ్ సైడ్ షాట్ ఆడితే అది ఆఫ్ సైడ్ గాల్లోకి లేచింది. అదీ కూడా ఏదో మిడిల్‌లోనో, స్ట్రయిట్‌తో కాదు.. ఆఫ్ సైడ్ బౌండరీ దగ్గరకు వెళ్లింది. దాంతో అక్కడే ఫీల్డింగ్‌లో ఉన్న నిశాంత్ సింధూ ఆ బంతిని డైవ్ చేసి క్యాచ్ పట్టుకున్నాడు. హెడ్ అవుటైన తీరుకు నాన్ స్ట్రయిక్ ఎండ్‌లో ఉన్న అభిషేక్ శర్మ నోరెళ్లబెట్టాడు. అదేంటీ లెగ్ సైడ్ షాట్ ఆడితే అది ఆఫ్ సైడ్ బౌండరీ దగ్గరకు క్యాచ్ వెళ్లిందని అనుకున్నాడు. హెడ్ కూడా నిరాశగానే పెవిలియన్ బాట పట్టాడు.తొలి ఓవర్‌లోనే సున్నా పరుగులకు మొదటి వికెట్ కోల్పోయిన సన్‌రైజర్స్ హైదరాబాద్ పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది. గుజరాత్ టైటాన్స్ పేస్ బౌలింగ్ దెబ్బకు ఆరెంజ్ ఆర్మీ కుదేలయింది. క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి కూడా అవుటవ్వడంతో అభిమానుల ఆశలు గల్లంతయ్యాయి. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కాసేపు ఇన్నింగ్స్‌ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేసినా లాభం లేకుండా పోయింది.

# 'జన నాయగన్' రిలీజ్‌కు గ్రీన్ సిగ్నల్?.. సెన్సార్ వివాదంపై నిర్మాత కీలక వ్యాఖ్యలు

కోలీవుడ్‌లో భారీ చర్చకు దారితీసిన జన నాయగన్ సినిమా విడుదల వ్యవహారం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దళపతి విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. గత కొన్ని నెలలుగా సెన్సార్ సమస్యలతో వాయిదా పడుతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత నారాయణ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "సినిమాను ఎప్పుడో విడుదల చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కానీ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుంచి ఫైనల్ సర్టిఫికెట్ రాకపోవడంతో రిలీజ్ ఆలస్యమైంది" అని ఆయన తెలిపారు.

నిర్మాత వివరాల ప్రకారం, 'జన నాయగన్' చిత్రాన్ని 2025 డిసెంబర్‌లోనే సెన్సార్ బోర్డుకు పంపించారట. సినిమా చూసిన ఎగ్జామినింగ్ కమిటీ తొలుత యు/ఏ 16ం సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ.. అధికారిక ప్రక్రియ పూర్తి చేసే సమయంలో అనూహ్యంగా ప్రాసెస్ నిలిపివేసినట్లు చెప్పారు. ఇక ఆలస్యానికి ప్రధాన కారణం ఓ ఫిర్యాదేనని నిర్మాత వెల్లడించారు. సినిమాకు వ్యతిరేకంగా ఒక కంప్లైంట్ రావడంతో దాన్ని రివైజింగ్ కమిటీకి పంపినట్లు జదీఖీజ నుంచి ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందిందని తెలిపారు. రిలీజ్‌కు ముందే ఇలాంటి అభ్యంతరాలు రావడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఈ వ్యవహారంపై మూవీ టీమ్ కోర్టును కూడా ఆశ్రయించినట్లు నారాయణ వెల్లడించారు. సినిమా విడుదలకు ముందే బయటివారి ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోవడం సరైంది కాదని కోర్టులో వాదించినట్లు చెప్పారు. విచారణ సమయంలో తొలుత



సినిమాకు ఓకే చెప్పిన కమిటీ సభ్యుడే తర్వాత అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసిందని, దీంతో సెన్సార్ ప్రక్రియ మరింత ఆలస్య మైందని ఆయన వివరించారు. ఇక విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపి స్తోందని నిర్మాత అన్నారు. టైటిల్స్‌లో 'దళపతి విజయ్' అని కాకుండా 'తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్' అని వేయాలని అభిమానులు కోరుతున్నారని ఆయన నవ్వుతూ వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం సెన్సార్ పనులు చివరి దశలో ఉన్నాయని, జదీఖీజ అధికారులతో చర్చలు కొనసాగుతున్నాయని నిర్మాత స్పష్టం చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే మరో రెండు వారాల్లో సినిమా థియేటర్లలోకి వచ్చే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ చిత్రం జనవరి 9న విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ సమస్యల కారణంగా వాయిదా పడింది. అయితే ఇదే సమయంలో మూవీ టీమ్‌కు మరో షాక్ తగిలింది. సినిమా ఆన్‌లైన్‌లో లీక్ కావడంతో పోలీసులు ఒక ఫ్రీలాన్స్ అసిస్టెంట్ ఎడిటర్‌తో పాటు మరికొందరిని అరెస్ట్ చేశారు. ఈ ఘటన తమిళ సినీ పరిశ్రమలో డిజిటల్ పైరసీ సమస్యను మరోసారి హైలైట్ చేసింది. అన్ని అడ్డంకులను దాటుకుని 'జన నాయగన్'ను వీలైనంత త్వరగా అభిమానుల ముందుకు తీసుకు రావడమే తమ లక్ష్యమని తెలిపారు.

# వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. 23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట.

పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ాూ23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు.

గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ ణు41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.

# సీఎం విజయ్ క్రేజ్ అదిరిందంతే.. ఐఎండీబీ లిస్టులో టాప్..!



దశాబ్దానికిపైగా కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన స్టార్ యాక్టర్, టీవీకే చీఫ్ విజయ్ తమిళ రాజకీయాల్లో కొత్త శకాన్ని ప్రారంభించాడని తెలిసిందే. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో విక్టరీ విజయాన్ని నమోదు చేసి తమిళనాడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాడు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ క్రేజ్ ధాటికి తమిళనాడు ప్రభుత్వ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో ఫాలోవర్ల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. తాజాగా అరుదైన ఫీట్‌తో మరోసారి వార్తల్లో నిలిచాడు విజయ్. ఐఎండీబీ మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీల లిస్టులో విజయ్ రెండో స్థానంలో నిలిచాడు. గతంలో విజయ్ ఐఎండీబీ జాబితాలో 21వ స్థానంలో నిలిచిన విజయ్.. ఈ సారి ఏకంగా 2వ స్థానంలో నిలిచి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాడు. సిరీస్‌తో అందరినీ అలరించిన అంబ రీష్ వర్మ ఈ జాబితాలో టాప్ ప్లేస్‌లో నిలిచాడు. దళపతి విజయ్ చివరి సినిమా విడుదల కానుంది.

# టాలీవుడ్‌కు మరోసారి షాక్ ఇచ్చిన పైరసీ .. మళ్లీ యాక్టివ్ అయిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్

టాలీవుడ్‌లో పైరసీ సమస్య మరోసారి తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. చాలా కాలంగా మూతపడినట్లు భావించిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ మళ్లీ ఆన్‌లైన్‌లో కనిపించడం సినీ పరిశ్రమలో కలకలం రేపుతోంది. థియేటర్లలో విడుదలైన కొత్త సినిమాలు కొన్ని గంటల్లోనే హై క్వాలిటీ ప్రింట్లతో ఈ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వస్తుండటంతో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ వెబ్‌సైట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించాడన్న ఆరోపణలతో ఇమంది రవిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 'ఐబొమ్మ' కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయాయని భావించారు. అయితే ఇటీవల ఆయన బెయిల్‌పై బయటకు వచ్చిన కొద్ది రోజులకే వెబ్‌సైట్ మళ్లీ యాక్టివ్ కావడం అనుమానాలకు




తావిస్తోంది. ఈ సైట్‌ను మళ్లీ ఎవరు ప్రారంభించారు? దీనిలో ఇమంది రవి పాత్ర ఏమైనా ఉందా? లేక మరో కొత్త గుంపు దీన్ని నిర్వహిస్తోందా? అనే అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు ఈ వెబ్‌సైట్ వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించే పనిలో ఉన్నారు. సాంకేతికంగా డొమైన్‌లు మారుస్తూ, సర్వర్లు మార్చుకుంటూ ఈ తరహా పైరసీ వెబ్‌సైట్లు తప్పించుకుంటుండటంతో వాటిని పూర్తిగా అరికట్టడం అధికారులకు సవాల్‌గా మారింది. సినిమా విడుదలైన కొద్ది గంటల్లోనే పైరసీ ప్రింట్లు బయటకు రావడం వల్ల నిర్మాతలకు భారీ ఆర్థిక నష్టం జరుగుతోందని సినీ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇక మరోవైపు థియేటర్ రంగం కూడా ఇప్పటికే తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఓటీటీ వేదికల ప్రభావం, ప్రేక్షకుల వీక్షణ అలవాట్ల మార్పు కారణంగా థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గుతోంది. ఈ పరిస్థితుల్లో పైరసీ మరింత దెబ్బతీస్తోందని ఎగ్జిబిటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొంతమంది థియేటర్ యజమానులు రెంటల్ విధానానికి బదులుగా పర్సంటేజీ షేరింగ్ విధానం తీసుకురావాలని కోరుతున్నారు. సినిమా హిట్ అయితే లాభాలు, ఫ్లాప్ అయితే నష్టాలు నిర్మాతలు, ఎగ్జిబిటర్లు కలిసి పంచుకోవాలన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సమంత 'మా ఇంటి బంగారం' కొత్త రిలీజ్ డేట్.. యాంగ్రీ లుక్‌తో అదిరిపోయిన పోస్టర్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫీమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్రబృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది. 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో



కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది.

# స్కూల్ ఈవెంట్‌తో వివాదంలో రాజీవ్ కనకాల.. వీడియో విడుదల చేసి క్లారిటీ


టాలీవుడ్‌లో విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజీవ్ కనకాల తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్నారు. విలన్‌గా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో సినిమాల్లో నటించి ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న రాజీవ్ కనకాల.. ప్రస్తుతం కూడా వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ స్కూల్ కార్యక్రమానికి హాజరుకావడం ఆయనను అనుకోని వివాదంలోకి నెట్టింది. హైదరాబాద్‌లోని 'వైబ్రాంట్' అనే స్కూల్ నిర్వహించిన కార్యక్రమానికి రాజీవ్ కనకాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడటంతో పాటు, మంచి మార్కులు సాధించిన పిల్లలకు బహుమతులు అందజేశారు. అయితే ఈ కార్యక్రమంపై నవ తెలంగాణ స్టూడెంట్ శక్తి ఆర్గనైజేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలంగాణ వార్తలుఆ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని



ఆరోపించిన ఆ సంస్థ ప్రతినిధులు.. అలాంటి స్కూల్ కార్యక్రమానికి రాజీవ్ కనకాల హాజరుకావడం, పరోక్షంగా ప్రమోట్ చేయడంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో కూడా ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. దీంతో వివాదంపై స్పందించిన రాజీవ్ కనకాల ఓ వీడియో విడుదల చేసి క్లారిటీ ఇచ్చారు. "హైదరాబాద్‌లోని వైబ్రాంట్ స్కూల్ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా వెళ్లాను. అక్కడ పేరెంట్స్‌తో ఇంటరాక్షన్ జరిగింది. మంచి మార్కులు సాధించిన పిల్లలకు నా చేతుల మీదుగా చిన్నపాటి బహుమతులు, సత్కారాలు నిర్వహించారు. ఒక సెలబ్రిటీగా, మీలో ఒకడిగా అక్కడికి వెళ్లడం నాకు సంతోషంగా అనిపించింది" అని తెలిపారు. అలాగే ఆ స్కూల్‌పై ఉన్న ఆరోపణల గురించి తనకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని రాజీవ్ స్పష్టం చేశారు. "నవ తెలంగాణ స్టూడెంట్ శక్తి సంస్థ ప్రతినిధులు అక్కడ కొన్ని ప్రశ్నలు అడిగారు. నిజంగా ఆ స్కూల్ గురించి నాకు పూర్తి వివరాలు తెలియదు. తల్లిదండ్రులు స్వయంగా వెళ్లి అన్ని విషయాలు తెలుసుకుని, ఆ తర్వాతే తమ పిల్లలను జాయిన్ చేయాలి" అని సూచించారు. ఇక స్కూల్ ప్రమోషన్ల కోసం తన ఫోటోలు, వీడియోలు ఉపయోగించవద్దని నిర్వాహకులకు ఇప్పటికే చెప్పినట్లు కూడా రాజీవ్ కనకాల వెల్లడించారు. ప్రస్తుతం ఆయన విడుదల చేసిన ఈ వీడియో అవుతోంది.

# 'పెద్ది' ట్రైలర్ సోషల్ మీడియాని షేక్ చేయడం ఖాయం .. రన్‌టైమ్‌పై ఆసక్తికర

టాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో పెద్ది ఒకటి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ భారీ మల్టీ స్పోర్ట్స్ డ్రామాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండటంతో సినిమా పై దేశవ్యాప్తంగా మరింత హైప్ ఏర్పడింది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్, ప్రమోషనల్ కంటెంట్‌తో అభిమానుల్లో ఆసక్తిని పెంచిన మూవీ టీమ్.. ఇప్పుడు అత్యంత కీలకమైన ట్రైలర్ విడుదలకు సిద్ధమవుతోంది. ఈ అవైటెడ్ ట్రైలర్‌ను మే 18న ముంబై వేదికగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే అధికారిక ప్రకటన వెలువడింది. ట్రైలర్ లాంచ్ కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రైలర్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సమాచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజా బజ్ ప్రకారం 'పెద్ది' ట్రైలర్ 2 నిమిషాల 35 సెకండ్ల నిడివితో ఉండనున్నట్లు తెలుస్తోంది. అంటే ఆ రెండు నిమిషాలకుపైగా రామ్ చరణ్ మాస్ యాక్షన్, ఎమోషన్స్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌తో అభిమానులకు పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వబోతున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే.. ఈ ట్రైలర్ కట్ కోసం ప్రముఖ ట్రైలర్ ఎడిటర్ నిఖిల్ నాదెళ్ల పని




చేస్తున్నట్లు సమాచారం. గతంలో సాహో,ఓజీ, ఆర్ఆర్ఆర్ వంటి భారీ చిత్రాలకు ఆయన అందించిన ట్రైలర్ కట్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు 'పెద్ది' ట్రైలర్‌కు కూడా అదే స్థాయి ఎలివేషన్స్ ఉండనున్నాయని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా మల్టీ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతుండటంతో కథ, యాక్షన్ సన్నివేశాలు, భావోద్వేగాలు అన్నీ కలిసి భారీ అనుభూతిని ఇవ్వనున్నాయని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా రామ్ చరణ్ కొత్త లుక్, పాత్ర తీరు ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ట్రైలర్ విడుదలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉండటంతో సోషల్ మీడియాలో ఇప్పటికే 'పెద్ది' హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమా పై అంచనాలు మరింత పెరగడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మాకు కొంచెం ప్రైవసీ ఇవ్వండి.. విడాకుల వార్తలపై మౌనీ రాయ్

సినీ ఇండస్ట్రీలో నిత్యం ఏదో ఒక విడాకుల వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తుంటాయని తెలిసిందే. తాజాగా బాలీవుడ్ నటి మౌనీ రాయ్ తన భర్త సూరజ్ నంబియార్‌తో విడాకులు తీసుకోబోతుందనే ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇటీవల మౌనీ రాయ్, సూరజ్ నంబియార్ ఇద్దరూ సోషల్ మీడియాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేయడం.. తమ పెళ్లికి సంబంధించిన ఫోటోలను కూడా ఖాతాల నుంచి తొలగించడం చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలో ఇద్దరు విడాకులు తీసుకుంటున్నారంటూ వార్తలు ఊపందుకున్నాయి. తాజాగా ఈ న్యూస్‌పై మౌనీ రాయ్ స్పందించింది. అన్ని మీడియా సంస్థలను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నా. దయచేసి తప్పుడు వార్తలు, కథనాలు ప్రసారం చేయొద్దు.. మాకు కొంచెం స్పేస్, ప్రైవసీ



ఇవ్వండి అంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చింది. తాజా పోస్ట్‌తో విడాకుల వార్తలు పుకార్లు మాత్రమేనని అర్థమవుతోంది. కొంతకాలం ప్రేమలో ఉన్న మౌనీ రాయ్, సూరజ్ నంబియార్ 2022 జనవరి 27న గోవాలో జరిగిన వేడుకలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. బెంగాలీ, మలయాళ సంప్రదాయాల ప్రకారం జరిగిన ఈ పెళ్లి అప్పట్లో చర్చకు దారితీసింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567